Regd: No. H 634

Andhra Janatha

Hyderabad

4 పేజీలు: 7 నయా పైసలు

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

ముఖ్య సమాచారం !

మీ వారు, మర్యాదనతి కుటుంబీకులు, మీ ఆస్తమా రిఫ్రాక్టరీస్టుచే దృష్టిని సరిదిద్దుకొని, సరళమైన భారీదులపై సరియైన గ్లాసెస్లను, మర్యాదతోకూడిన సేవను పొందేందుకాలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చును. క్రింది వారితో సంప్రదించండి:

దస్తూర్ వారి ఆప్టల్ మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్

87-బి. సరోజినీ దేవిరోడ్, సికింద్రాబాద్

ఫోన్ నెం: 6136

(Khan & Sons)

ఆంధ్రజనత

200765

సంపాదకుడు: కె. యన్. సుబ్రహ్మణ్యం

సరిక్రొత్త స్టాకు ఇప్పుడే వచ్చినది !

హైదరాబాద్ సిల్కు చీరలు

రంగులలోను, డిజైన్లలోను, రకాలలోను అందైనవి

... అనేకమయిన ధరలు ...

అక్బర్ బ్రదర్స్

అబిడ్ రోడ్, ఫోన్ 5218 హైదరాబాద్.

(Khan & Sons)

సంపుటి 4 | హైదరాబాద్, సోమవారం 1-12-1958 | సంచిక 149

సోషలిస్టు సమాజ స్థాపనకు అవరోధాలను సహించబోము

—[:o0o:]—

అభివృద్ధి నిరోధక వర్గాలకు ప్రధాని నెహ్రూ హెచ్చరిక

కలకత్తా, నవంబరు 30

జాతీయ పంచవర్ష ప్రణాళికలను అమలు పరచటంలోను, సోషలిస్టు సమాజాన్ని స్థాపించటంలోను అవరోధాలు కల్పిస్తే సహించబోమని ప్రధాని నెహ్రూ అభివృద్ధి నిరోధకులకు నేడిక్కడ హెచ్చరిక చేశారు.

సోషలిస్టు వ్యవస్థను స్థాపించటానికి, జాతీయాభివృద్ధి ప్రణాళికలను విజయవంతంగా అమలు జరపటానికి, ప్రజలు క్రమశిక్షణతో కలసికట్టుగా కష్టించి పనిచేయటం అవసరమని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

జాతీయ ప్రణాళికల పురోగతికి, సోషలిస్టు సమాజ స్థాపనకు అవరోధాలు కలిగించటం ప్రమాదకరమని ఆయన పైవేట్ రంగం అభివృద్ధికి వాదించే వర్గాన్ని హెచ్చరించారు. మన ధ్యేయం సోషలిస్టు వ్యవస్థ. మన త్రోవలో అవరోధాలు సంభవిస్తే వాటిని చీపురుకట్టతో చిమ్మివేస్తాం. జాతి పురోగమనానికి అడ్డురానంతవరకు విమర్శలు వాంఛనీయమే. ఉద్యమాలను, ఆందోళనలను లేకదీసేటప్పుడు ప్రజలు కొంత జాగ్రత వహించటం అవసరం అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రఖ్యాత శిల్పకారుడు శ్రీ దేవీప్రసాద్ రాయ్ చౌదరి నిర్మించిన రెండు నిలువుల ఎత్తుగల మహాత్మాగాంధీ విగ్రహ ఆవిష్కరణోత్సవ సందర్భంగా ఇక్కడ ఎస్ప్లనేడ్ మైదానంలో క్రిక్కిరిసి సమావేశమయిన నాలుగు లక్షల మంది ప్రజల నుద్దేశించి శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు. మహాత్మాగాంధీ బోధనలకు ప్రజల హృదయాలు, మనస్సులు దేవాలయాలు కావాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

పరమాణు యుగంలో శాస్త్ర విజ్ఞానాభివృద్ధి ఆవశ్యకత, పబ్లిక్, ప్రయివేట్ రంగాల అభివృద్ధి, నవభారతంలో కార్మికుల పాత్ర ముప్పుగు పెక్కు విషయాలపై ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగించారు.

యూరప్, అమెరికా, తదితర పశ్చిమ రాజ్యాలు పరమాణు యుద్ధభీతితో జీవిస్తున్నాయని శ్రీ నెహ్రూ అన్నారు. మనం ఎవరినీ మాటి భయపడటం లేదు. రష్యా, చైనా తదితర రాజ్యాలతో మనకు సత్సంబంధాలున్నాయి. పాకిస్తాన్‌తో మనకు అంతమంచి సంబంధాలు లేకపోవచ్చు. అయినా పాకిస్తాన్‌తో కూడా విభేదాలు క్రమేణా సమసిపోగలవని ఆయన ఆశాభావం వెల్లడించారు.

నవ భారతదేశంలో కార్మికులు నిర్వహించవలసిన పాత్రను ప్రస్తావించి సమ్మె చేయటానికి కార్మికులకుగల హక్కు శక్తివంతమైన ఆయుధమనీ విచక్షణా రహితంగా ఈ ఆయుధాన్ని ప్రయోగించరాదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

రాష్ట్ర సరిహద్దులు, భాష, మత సమస్యలవంటి వ్యవహారాలలో ప్రజలు ఆందోళనలకు, హర్తాలకు, సత్యాగ్రహాలకు పూనుకొనరాదనీ, ప్రజలు సచ్ఛీలతను అలవరచుకొనడం అవసరమనీ ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కులమత తత్వాలకు, ప్రాంతీయ విభేదాలకు తావులేదనీ, మనగత చరిత్రలో మతవిభేదాలు మాయని మచ్చగా మిగిలిపోయినవనీ, మనలోని లోపాలను సవరించుకొనటానికి సమయమాసన్నమైనదనీ ఆయన అన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణలకు తాను చాలా కాలంగా దూరంగా ఉంటున్నానంటూ శ్రీ నెహ్రూ తనప్రసంగం

(మిగతా 4వ పేజీలో)

నెహ్రూ కారుకు ఆటంకాలు

కలకత్తాలో 14 మంది అరెస్టు

కలకత్తా, నవంబర్ 30

రహదారిలో రాకపోకలకు ఆటంకం కల్గించిన నేరానికి హిందూ మహాసభ వలంటీర్లని చెప్పబడుతున్న 18 మందిని పోలీసులు ఈరోజున అరెస్టు చేశారు.

ఉత్తర కలకత్తా ప్రాంతంలోని సెంట్రల్ ఎవెన్యూలో నెహ్రూ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, నెహ్రూ-నూన్ ఒడంబడికను ఖండిస్తూ వారు ప్రదర్శనలు జరిపారట.

ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఈ రోజు ఉదయం 9-55 గంటలకు ఒక ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్, ఇతర మంత్రులు, కలకత్తా మెయిర్ మేయర్, తదితర ప్రముఖులు వారిని ఆహ్వానించారు.

ఒక వంక విమానాశ్రయంనుంచి నగరంవరకున్న 7 మైళ్ళ దారిపొడుగునా వేలాదిమంది ప్రజలు ప్రధానికి, ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పుతూంటే, మరోవంక ఉత్తర కలకత్తాలోని పాంబజార్ లోమాత్రం సుమారు 50 మంది నల్లబెండాల ప్రదర్శనం చేశారు.

ఈ ప్రదర్శనలు జరిగిన సమయంలో నెహ్రూ-నూన్ ఒడంబడికను తీవ్రంగా విమర్శిస్తున్న కరపత్రాలుకూడా పంచిపెట్టబడినవి.

అంతకుముందు ప్రధాని నెహ్రూ కారు రాజభవన్ వెడుతూ మాంగోలేన్, మిషన్‌రో క్రాసింగ్ వద్దకు చేరే సరికి ఒక ఆంగ్లో-ఇండియన్ హఠాత్తుగా నెహ్రూ కారుముందు ఒక్కదూకున ఉరికాడు. తక్షణమాత్రంలో పోలీసులు ఆయనను పట్టుకొని లాక్కుపోయారు. తాను బైబిల్ ప్రతి కొనదానిని నెహ్రూకు ఇవ్వటానికి అలా వెళ్ళినట్టు ఆయన పోలీసులకు చెప్పాడట. ఆయన పోలీసు కస్టడీలో ఉంచబడినాడు.

బొంబాయికి శ్రీ ఢేబర్ రాక

బొంబాయి, నవంబరు 30

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నేడు విమానంలో బొంబాయి చేరారు.

పార్టీకి సంబంధించిన పనిపై ఆయన ఇక్కడ నాలుగు రోజులు ఉంటారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నగర ప్రముఖులు విమానాశ్రయంలో శ్రీ ఢేబర్‌కు స్వాగత మిచ్చారు.

సిద్ధ మకరధ్వజ మాత్రలు

వీనియందు బంగార మధికంగా కలియును కావున క్షయ, దగ్గు, ఆయాసము, అతిమూత్రము, మధుమేహము, శుక్లనష్టము, నపుంసకత్వము మొదలగు వ్యాధులను నిశ్చయముగా నశింపచేయును. మరియు పక్షవాతము, జీర్ణించిన సవాయి వ్యాధులు, జీర్ణించిన సెగ వ్యాధులు, బలహీనత, వాత వ్యాధులు, ఉన్మాదము, అజీర్ణము, కుమ్మింపుట మొదలగు వ్యాధులను నశింపజేయును. రక్తశుద్ధిని జేయును. శరీరమునకు కాంతిని, ముఖమునకు తేజస్సును కలిగించును. ఇంత యేల? సమస్త వ్యాధులను నశింప జేయుననుటలో నెంత మాత్రము సందేహము లేదు.

వీటిని రాజౌషధముగా సేవించునెడల భోజనమైన వెంటనే తాంబూలముతో సేవింపవలయును. ఇది నాడికి పుష్టిని కలిగించును. రక్త వృద్ధిని, రక్తశుద్ధిని జేసి నరములకు బలమును కలిగించుటలో శ్రేష్టమయినదగుటచే శుక్ల దోషములను, అక్త దోషములను పోగొట్టి సంతానము లేనివారికి గూడా సత్సంతానము కలిగించును. సవాయిగాని, సెగగాని జీర్ణించుటచే గల్గిన ఋతుశూల, గర్భస్రావములు, నేత్రములు ఎర్రగ నుండుట, శరీరము వెచ్చగ నుండుట, చేతులు నల్లగ నుండుట, గర్భము తరచుగా పోవుట, పుట్టినపిల్లలు తరచుగా మృతినొందుట మొదలగు వానిని నిస్సందేహముగా నశింప జేయును.

40 మాత్రలు రూ. 15-0-0

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు, రాజమండ్రి

డిటెక్టివ్ బుర్ర!

హైదరాబాద్, నవంబర్ 30

నగరంలోని చరిత్రాత్మకమైన చార్మినార్ కట్టడంవద్ద విలువైన దుస్తులు, వజ్రపుటుంగరాలు ధరించి విహారంచేస్తున్న ఉత్తరాదివారిని చూడగానే అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీ హనుమంతరావు నాయుడుకు ఎందుకో అనుమానం కల్గినది. ఆయన డిటెక్టివ్ బుర్రలో పదో ఆలోచన తళుక్కున మెరిసింది. వెంటనే వెళ్ళి వారిని అనేక ప్రశ్నలు వేశాడు. ఫలితంగా ఆ ఉత్తరాదివారు నల్లమందు దొంగ వ్యాపారంలో సిద్ధహస్తులని తేలింది. వారి వద్ద సుమారు మూడువేల రూపాయలు విలువ చేసే 300 తులాల దొంగ నల్లమందు బయటపడింది.

నాగపూర్ వాస్తవ్యులైన చిన్నసాహెబ్, అబ్దుర్ రహమాన్ అనే వ్యక్తులు ఎంతో కాలంనుంచి ఈవ్యాపారం సాగిస్తున్నారట. పోలీసువారు చెప్పిన దానినిబట్టి చిన్నసాహెబ్ ఇంతకు పూర్వం ఎనిమిదిసార్లు శిక్షింపబడినాడని తెలుస్తున్నది. వారు విజయవాడ, గుంటూరు, వాల్తేరు, బెంగుళూరు, మద్రాసు నగరాలలో తమ వ్యాపారాన్ని సాగిస్తూ ఉంటారు.

తుకేరుగ్రామ్‌పై నుంచి పాక్ పతాకం తొలగింపు

కరీంగంజ్, నవంబరు 30

తుకేర్ గ్రామ్‌లో మూడు రోజుల క్రితం ఎగురవేయబడిన పాకిస్తాన్ పతాకం నిన్న తొలగించబడినట్టు నేడిక్కడ అధికారికంగా తెలుస్తున్నది.

యూర్పు పాకిస్తాన్ సరిహద్దుపైన అస్సాంరాష్ట్రంలోని కచార్ జిల్లాలో ఉన్న తుకేర్ గ్రామ్ నూటికి నూరు పాళ్ళు భారత గ్రామం.

ఇది ఇలా గుండగా సుర్మా ప్రాంతంలో నవంబర్ 1 వ తేదీన ప్రారంభించబడిన సంయుక్త సర్వే పూర్తి చేయబడినట్టు తెలుస్తున్నది.

ఈ సర్వే నెహ్రూ-నూన్ ఒడంబడికననుసరించి ప్రారంభించబడింది.

నదీజలాల వివాదం

వాషింగ్టన్ చర్చలపట్ల పాక్ నిరాశాభావం

కరాచీ, నవంబరు 29

సింధు నదీ జలాల వివాదంపై వాషింగ్టన్‌లో జరగనున్న భారత-పాక్ చర్చలలో పాల్గొనటానికి వెడుతున్న పాక్ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ జి. మొయినుద్దీన్ బయల్దేరే ముందు విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ చర్చల వల్ల సమస్య పరిష్కారమవుతుందని తాము భావించటం లేదని అన్నారు.

అయితే సమావేశాలవల్ల ఇరు పక్షాలు మరింత ముందుకు వెళ్ళి పరిష్కారానికి దగ్గర పడవచ్చునని ఆయన అన్నారు.

1962 తర్వాత భారత దేశం పాకిస్తాన్‌కు నీటి సరఫరా ఆపివేస్తుందని ఒక భారత ప్రతినిధి చేసిన ప్రకటన గురించి ప్రస్తావించగా శ్రీ మొయినుద్దీన్ ప్రస్తుతం ప్రపంచబ్యాంకు అధ్వర్యంలో జరుగుతున్న చర్చలు అలాటిగడువు నిర్ణయించటమనేది జరగలేదనే విశ్వాసంతోనే సాగించబడుతున్నాయని అన్నారు.

లండన్ సమావేశంలో పాకిస్తాన్ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలపై భారత దేశం అభిప్రాయమేమిటో తమకింకా తెలియలేదని ఆయనఅన్నారు. భారత దేశం కొత్తప్రతిపాదనలేవైనా ప్రవేశపెడితే వాటిని సమగ్రంగా పరిశీలించటానికి పాకిస్తాన్ రెండునెలల గడువును కోరగలదని ఆయనఅన్నారు.

భారత, పాకిస్తాన్ దేశాలు ప్రతిపాదించిన ప్రతిపాదనలు ఒకరికొకరికి తచ్చునిపక్షంలో ప్రపంచబ్యాంకు తన ప్రతిపాదనలు ప్రవేశపెట్టగలదని ఆయన అన్నారు.

సూర్యనారాయణ హత్య కేసు

నిందితుల జాడతెలిపిన వారికి 1000 రూపాయల బహుమానం

మద్రాసు, నవంబర్ 30

మద్రాసు నగరంలోని ఆంధ్రబ్యాంకు శాఖలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న ఎం. ఎస్. సూర్యనారాయణ హత్యకు బాధ్యులుగా భావింపబడుతున్న జోగీందర్, విజయకుమార్ అనువారిని పట్టిఇచ్చినవారికి కాని, వారిజాడ తెలియజేసినవారికిగాని 1000 రూపాయలు బహుమానమివ్వబడుతుందని పోలీసులు ఈరోజున ప్రకటించారు.

సూర్యనారాయణ నవంబర్ 14 వ తేదీన హత్య చేయబడినాడు. ఈ హత్యకు సంబంధించి పోలీసులు నిన్న ఒక నగర మేజిస్ట్రేట్ కోర్టులో ముగ్గురిపై ప్రిలిమినరీ ఛార్జి షీటు దాఖలు చేశారు. మూడవ వాడైన నారాయణస్వామి నవంబర్ 12 వ తేదీ నుంచి జైలు కస్టడీలో ఉన్నాడు.

అహమ్మదాబాద్, నవంబరు 30

స్మారక చిహ్నాల సత్యాగ్రహం సందర్భంగా నేడు 8 మంది మహిళలు అరెస్టు చేయబడినారు.

ఎగుమతుల అభివృద్ధికి ఇతోధిక సౌకర్యాలు

ప్రభుత్వ విధానాన్ని గురించి శ్రీ రంగస్వామి వివరణ

హైదరాబాదు, నవంబర్ 30

ఎగుమతి చేయడానికి వీలైన వస్తువులను తయారు చేయడానికిగాను అవసరమైన యంత్రాలను, పరికరాలను, ఇతర సామగ్రిని దిగుమతి చేసుకొనటానికి పరిశ్రమలకు సౌకర్యాలు కల్పించటంద్వారా ఎగుమతులను ప్రోత్సహించటానికి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఎగుమతి, దిగుమతుల జాయింట్ చీఫ్ కంట్రోలర్ (మద్రాసు) శ్రీ కె. రంగస్వామి నేడిక్కడ అన్నారు.

ఆంధ్ర వాణిజ్య మండలిలో ప్రసంగిస్తున్న శ్రీ రంగస్వామి భారత ప్రభుత్వం తన ఎగుమతి విధానాన్ని చాలా మార్చుకున్నదని, 300 వస్తువులపై నిర్బంధాలను తొలగించి వాటిని నిర్బంధాలు లేని జాబితాలో చేర్చినది.

విదేశమారకం ఇబ్బంది కారణంగా దిగుమతులపై కొన్ని నిర్బంధాలు విధించటం అవసరమయినదని ఆయన అన్నారు. విదేశమారకం కొరత తీరే వరకు ఈ నిర్బంధాలను భరించక తప్పదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద, వ్యవసాయోత్పత్తులు అపారంగా ఉన్నాయి గనక ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి చేయటానికి ఈ రాష్ట్రంలో చాలా అవకాశాలు ఉన్నాయని శ్రీ రంగస్వామి అన్నారు. ఇక్కడి దిగుమతి చాయలు ఇప్పుడు ఎగుమతులను ప్రారంభించటానికి ఇది అనువైన సమయమ' ఆయన అన్నారు.

వేరు సెనగ, ఆముదం గింజలు, నూనెలు, సెనగ పిట్టు, ఆముదం పిట్టు ఎగుమతుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కోటా మంజూరు చేయాలన్న ప్రతిపాదన విజ్ఞప్తిని అధికారుల దృష్టికి తీసుకొని వస్తానని ఆయన హామీ ఇచ్చారు.

పోలీసు శాఖ నుంచి ఫైర్ సర్వీస్ విభజన

నేటినుంచి అమలు

హైదరాబాద్, నవంబర్ 30

భారతప్రభుత్వం సలహాపై రాష్ట్రంలో అగ్నిమాపక దళాలను పోలీసుశాఖనుంచి వేరు చేయటం జరుగుతున్నది. ఈవిభజన రేపటినుంచి అమలులోకి వస్తుంది.

అగ్నిమాపక దళాలకు ఒక ప్రత్యేక డైరెక్టరేట్ రేపు అవతరిస్తుంది. మూడు ప్రాంతాలకు ముగ్గురు ప్రాంతీయ అధికారులు నియమింపబడుతారు.

ఆత్మకూర్‌లో ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి పక్షాన ప్రచారం చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధినేత శ్రీ సంజీవరెడ్డిగారు డిసెంబరు 1 తేదీన నెల్లూరు జిల్లాకు బయలుదేరి వెడుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పక్షాన శ్రీ ఎ. సంజీవరెడ్డి పోటీ చేస్తున్నారు.

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

పెద్ద వ్యాపారస్తులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

గుంటూరు, నవంబర్ 30

రాష్ట్రంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పటానికి ప్రభుత్వం తలపెట్టినదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నిన్న సాయంకాలం ఇక్కడ వాణిజ్యమండలిలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ ఫ్యాక్టరీ మూడు సంవత్సరాలలోనే మంచి లాభాలను చూపగలదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ పరిశ్రమ పెట్టబడిలో ప్రభుత్వం కొంతవాటా భరించగలదని, తక్కిన పెట్టుబడికి గ్యారంటీ ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలోని పెద్ద వ్యాపారస్తులు ముందుకువచ్చి పెద్దపరిశ్రమలలో పట్టుబడి పెట్టాలనిముఖ్యమంత్రికోరారు. విశాలమయిన మనరాష్ట్రంలోవిరివిగాలభ్యమవుతున్న సహజ సంపదనువినియోగించుకొనటంలో ఆంధ్ర వ్యాపారులు కృతకృత్యులు కాలేక పోయారని ముఖ్యమంత్రి అన్నారు.

భారతీయ వాణిజ్య మండలుల సమాఖ్య ప్రధానకార్యదర్శి, పార్లమెంటు సభ్యుడయిన శ్రీ ఖాసల్ అదే సభలో ప్రసంగిస్తూ కొన్ని పెద్ద పరిశ్రమలను ప్రారంభించటానికి బదులు పెద్ద సంఖ్యలో లఘుపరిశ్రమలను ప్రారంభించటం మంచిదని తాము అభిప్రాయపడుతున్నట్టు తెలియ జేశారు.

పదకల స్టేట్ బ్యాంక్ శాఖలన్నీ కూడా లఘుపరిశ్రమలకు అవసరమైన సహాయాన్ని అందజేయాలని ఆదేశించబడగలవని వెల్లడించారు.

కమ్యూనిస్టు చైనాకు సుడాన్ పరిగణన

నూతన ప్రభుత్వ విదేశాంగ విధానం

కైరో, నవంబర్, 29

కమ్యూనిస్టు చైనాను సుడాన్ నూతన ప్రభుత్వం పరిగణించినదని సుడాన్ విదేశాంగమంత్రి శ్రీ అహ్మద్ ఖేర్ ఖార్టూమ్‌లో నేటి రాత్రి ప్రకటించినట్టు మధ్యప్రాచ్య వార్తాసంస్థ వెల్లడించినది.

నూతన ప్రభుత్వ విదేశాంగ విధానంపై శ్రీ ఖేర్ మొదటి ప్రసంగం చేస్తూ, సుడాన్ తటస్థ విధానాన్ని అనుసరించగలదనీ, సైప్రస్, ఆల్జీరియా, కామరూన్స్ స్వాతంత్ర్యోద్యమాలను సమర్థించగలదనీ ప్రకటించారు.

బెర్లిన్ సమస్య పరిష్కారానికి రష్యా సూచన

ఆరు నెలలలోగా చర్చలు ప్రారంభం కావాలని కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, నవంబర్ 29

ఆరు నెలలలోగా అగ్ర రాజ్యాల చర్చలు ప్రారంభం కానిపక్షంలో బెర్లిన్ సమస్య పరిష్కారానికి రష్యా తనకు తానై పూనుకొనగలదని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

అల్బేనియా రాయబార కార్యాలయంలో ఉత్సవ సందర్భంగా శ్రీ కృశ్చేవ్ ప్రసంగించారు. ఉత్సవానికి వివిధ దేశాల రాయబారులు హాజరైనారు.

బెర్లిన్ సమస్య శాంతియుత పరిష్కారాన్ని తాము వాంఛిస్తున్నామనీ, యుద్ధకాలంలో మిత్రులైన అగ్ర రాజ్యాలతో తిరిగి సంప్రతింపులు జరపటానికి వాంఛిస్తున్నామనీ శ్రీ కృశ్చేవ్ అన్నట్టు తెలుస్తున్నది. ఆరు నెలలలోగా చర్చలు ప్రారంభం కానిపక్షంలో తాము కోరగ చేసిన ప్రతిపాదనను తామే ఆచరణలో పెట్టగలమని కూడా ఆయన హెచ్చరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారట:

"తూర్పు జర్మనీ డెమోక్రటిక్ రిపబ్లిక్ లోని సోషలిస్టు పద్ధతిలో జర్మనీ ఏకీకరణకు ప్రయత్నించటానికి బాన్ ప్రభుత్వం (పశ్చిమ జర్మనీ) అంగీకరించదు. పశ్చిమ జర్మనీలోని ప్రస్తుతపాలన ప్రకారం జర్మనీ ఏకీకరణకు డెమోక్రటిక్ రిపబ్లిక్ అంగీకరించదు."

ఫ్రెంచి రాయబారి శ్రీ మారిస్ డెజీన్ వైపు తిరిగి శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు:

"మా దేశం నలనే మీ దేశం కూడా జర్మనీ దురాక్రమణతో నష్టపడినది. మేము సూచించిన పరిష్కార మార్గాన్ని మీ రెండురు అంగీకరించకూడదు?"

సమితి పెట్టుబడుల అభివృద్ధి

ఆర్థిక సంఘం సమావేశం తీర్మానం

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్ 29

ఐక్యరాజ్య సమితి పెట్టుబడి నిధులను అభివృద్ధిచేయటానికిగాను రూపొందించబడిన ఒక తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ద్రవ్య, ఆర్థిక సంఘం నేడు ఆమోదించినది.

మలయా, మరి 17 రాజ్యాలు సంయుక్తంగా ఈతీర్మానాన్ని రూపొందించినవి.

బహుళ దేశాలలో విదేశ పెట్టుబడులకు సంబంధించి, పెట్టుబడి దేశాలలోని ఆర్థిక నిపుణుల వైఖరిని తెలుసుకొనవలసిందిగా తీర్మానంలో సమితి కార్యదర్శి శ్రీ హేమర్ షెల్డుకు ఆదేశించబడినది. ఏయే రూపాలలో పెట్టుబడి పెట్టటానికి పెద్దదేశాలు సుముఖత ప్రదర్శిస్తాయో కూడా శ్రీ హేమర్ షెల్డు విచారిస్తారు.

'ఆధునిక భారతీయ కవిత' నెహ్రూకు అంకితం

న్యూఢిల్లీ, నవంబర్ 30

ఆధునిక కవితాభ్యుదయానికి సంబంధించి భారతదేశంలో వివిధ ప్రాంతాలలోని కవుల రచనలను ఆంగ్లంలోకి అనువదించి ప్రచురించిన ఒక సంపుటాన్ని శ్రీ అల్లూరి రాజేశ్వరరావు గారు ఇటీవల ఇక్కడ నవంబర్ 14 వ తేదీన భారత ప్రధాని శ్రీ నెహ్రూకు (ఆయన జన్మదినోత్సవంనాడు) అంకితం చేశారు. సంపుటి పేరు: "ఆధునిక భారతీయ కవిత", తెలుగుతో సహా మొత్తం 14 భాషలకు చెందిన కవుల రచనలు ఇందులో ఉన్నవి.

శాస్త్ర విజ్ఞానానికి, మతానికి వైరుధ్యం లేదు

జగదీశ్ చంద్రబోస్ శతాబ్ది జయంత్యుత్సవ సభలో రాధాకృష్ణ ఉద్ఘాటన

కలకత్తా, నవంబరు 30

శాస్త్ర విజ్ఞానానికి, మతానికి వైరుధ్యమేమి లేదని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడిక్కడ అన్నారు.

జగదీశ్ బోస్ శతజన్మదినోత్సవ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ ఇక్కడ ప్రసంగించారు.

శాస్త్ర విజ్ఞానానికి మూఢవిశ్వాసాలు విరుద్ధమైన వైనప్పటికీ మతానికీ, శాస్త్ర విజ్ఞానానికీ వైరుధ్యం లేదని ఆయన అన్నారు. భిన్న రీతులలో గోచరించే సర్వవ్యాప్త శక్తి ఏదో కలదని మానవమేధలో పాతుకొనిపోయిన విశ్వాసం విజ్ఞానవేత్త ప్రయోగానికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

మన పరిశోధనలు కొనసాగాలనీ, పరిశోధనాలను మానవ కళ్యాణానికి వినియోగించాలనీ శ్రీ బోస్ ఆశించారని ఆయన అన్నారు.

కలకత్తా విశ్వవిద్యాలయ అధ్యాపకుడుగా తనకు సహచరుడయిన జగదీశ్ చంద్రబోస్‌తో కొన్ని సంవత్సరాల పరిచయం కలదనీ, ఆయన మొదటి శతజన్మదినోత్సవ సభలో ప్రసంగించే అవకాశం లభించటం తన మహాభాగ్యమనీ ఆయన అన్నారు. విజ్ఞానాభివృద్ధికి శ్రీ బోస్ చేసిన సేవ చిరస్మరణీయమని డాక్టర్ రాధాకృష్ణ ఆయనకు జోహార్లు అర్పించారు.

వేతనాల కమిటీ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాలు

డిసెంబరు 7వ తేదీలోగా ప్రకటించాలని ఎన్. జి. ఓ. ల విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 30

వేతనాల కమిటీ సిఫార్సులపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని డిసెంబర్ 7వ తేదీలోగా ప్రకటించాలని, ఆ సిఫార్సులను 1956 నవంబర్ ఒకటవ తేదీ నుంచి (ఆంధ్రప్రదేశ్ అవతరించిన నాటినుంచి) అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ.ల సంఘం నగరశాఖ నిన్న ప్రకాశం హాలులో జరిపిన సమావేశంలో కోరినది.

ఈ సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ జి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం ఇస్తున్న ఇంటి అద్దె భత్యాన్ని మరికొంత పెంచాలనీ తాలూకా కేంద్రాలలో ఉన్న వారు తప్ప తక్కిన ఎన్.జి.ఓ. లందరికీ లభించేట్టు చేయాలని కూడా ఈ సమావేశం కోరినది.

కొత్త స్కేళ్లు అమలు పరచేటప్పుడు ప్రస్తుత ఉద్యోగులకు, ప్రతి మూడేళ్ళ సర్వీసుకు ఒక ఇన్క్రిమెంటు లభించేటట్టు ఏర్పాటు చేయాలని, ఆ స్కేలులో గరిష్ఠ వేతనాన్ని అందుకొన్న ఉద్యోగికి ఇంక్రిమెంట్లు వ్యక్తిగత వేతనక్రింద ఇవ్వాలని మరో తీర్మానంద్వారా ఈ సమావేశం కోరినది.

నెయ్యి, వంటచెరుకుపై ఆక్ట్రాయ్ తగ్గింపు

కొత్త షెడ్యూలుకు నగర కార్పొరేషన్ ఆమోదం

సంయుక్త ఆక్ట్రాయ్‌పన్ను షెడ్యూలును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌వారు నేటి సభలో ఆమోదించారు.

ఈ షెడ్యూలును అనుసరించి పప్పులు, నెయ్యి, వంటచెరుకు, మద్యము మొదలైన కొన్ని వస్తువులపై పన్ను తగ్గుతున్నది. పన్ను తగ్గింపుమూలకంగా మునిసిపల్ ఆదాయము 3, 3 1/2 లక్షల రూపాయలు తగ్గుతుందని అంటున్నారు.

కొత్త షెడ్యూలులో వేరు సెనగ, కొబ్బరికాయలు చేర్చారు.

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

పెద్ద వ్యాపారస్తులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

గుంటూరు, నవంబర్ 30

రాష్ట్రంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పటానికి ప్రభుత్వం తలపెట్టినదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నిన్న సాయంకాలం ఇక్కడ వాణిజ్యమండలిలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ ఫ్యాక్టరీ మూడు సంవత్సరాలలోనే మంచి లాభాలను చూపగలదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ పరిశ్రమ పెట్టబడిలో ప్రభుత్వం కొంతవాటా భరించగలదని, తక్కిన పెట్టుబడికి గ్యారంటీ ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలోని పెద్ద వ్యాపారస్తులు ముందుకువచ్చి పెద్దపరిశ్రమలలో పట్టుబడి పెట్టాలనిముఖ్యమంత్రికోరారు. విశాలమయిన మనరాష్ట్రంలోవిరివిగాలభ్యమవుతున్న సహజ సంపదనువినియోగించుకొనటంలో ఆంధ్ర వ్యాపారులు కృతకృత్యులు కాలేక పోయారని ముఖ్యమంత్రి అన్నారు.

భారతీయ వాణిజ్య మండలుల సమాఖ్య ప్రధానకార్యదర్శి, పార్లమెంటు సభ్యుడయిన శ్రీ ఖాసల్ అదే సభలో ప్రసంగిస్తూ కొన్ని పెద్ద పరిశ్రమలను ప్రారంభించటానికి బదులు పెద్ద సంఖ్యలో లఘుపరిశ్రమలను ప్రారంభించటం మంచిదని తాము అభిప్రాయపడుతున్నట్టు తెలియ జేశారు.

వచ్చే కొన్నేళ్లలో దేశంలోని ఐదు

రసాయనిక ఎరువుల దిగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 27

వర్తమాన సంవత్సరంలోని మిగిలిన కాలంలో 1,33,491 టన్నుల అమోనియా సల్ఫేటు ఎరువు, 13,500 టన్నుల నత్రజని భాస్పేటు ఎరువులు దిగుమతి చెయడానికి తలపెట్టబడింది. ఇప్పటి వరకూ 3 24,387టన్నుల అమోనియం సల్ఫేటు.ఎరువు దిగుమతి చేసుకొన్నారు. వర్తమాన సంవత్సరంలో దిగుమతి చేసుకొన్న వర్తమాన సంవత్సరంలో దిగుమతి చేసుకొన్న ఎరువులతో పోలియింత వరకూ దిగుమతి అయిన ఎరువుల మొత్తం విలువ 13 23 కోట్ల రూ.లు. ఇందులో 4 04 కోట్ల రూ.లు చెల్లించి వేశారు.

చెల్లించవలసిన మిగిలిన మొత్తం ఈ క్రింద విధంగా చెల్లిస్తారు:—

ఇండియా - అమెరికా అభివృద్ధి సహాయ కార్యక్రమం క్రింద 2.71 కోట్ల రూ.ల విలువగల రసాయనిక ఎరువులు మనకు రానున్నాయి. వాటి అమ్మకం ధనం ప్రత్యేక అభివృద్ధి నిధికి జమకట్టబడుతుంది. రూర్పు జర్మనీనుంచి వచ్చే 0.95 కోట్ల రూ.ల విలువ గల ఎరువులకు చెల్లింపులు రూ.లలోనే యిస్తారు. మిగిలిన 5.53 కోట్ల రూ.లు విదేశ మారక ద్రవ్యం రూపంలో చెల్లిస్తారు.

శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు స్వామిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ కె. సత్యనారాయణరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ హెచ్. రామచంద్రరావు, ఎన్నికైనారు.

ఆహార పరిస్థితి ఆందోళనకరం

సికింద్రాబాద్ సోషలిస్టు పార్టీ తీర్మానం

సికింద్రాబాద్, నవంబర్ 28

సికింద్రాబాద్ సోషలిస్టుపార్టీ జిల్లా సంఘం ఈ నెల 27వ తేదీన సమావేశమై ఆహారం, తదితర అత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నందున ఆందోళన వెల్లడించినది. భూస్వాముల పట్ల ప్రభుత్వం పక్షపాతం ప్రదర్శిస్తున్నందువల్లనే ధరలు పెరిగిపోతున్నవనీ, ప్రణాళిక కాలంలో ఇంతగా ధరలు హెచ్చుటం శోచనీయమనీ, కేరళ ప్రభుత్వానికి ప్రతి నెలా పదివేల టన్నుల బియ్యాన్ని అమ్ముటానికి ఇటీవల జరిగిన ఒప్పందం పరిస్థితిని మరింత అధ్వాన్నం చేయగలదనీ తీర్మానించ బడినది.

ఆంధ్ర ప్రదేశ్ లా అప్రెంటిసెస్ అసోసియేషన్ కార్యవర్గం

ఆంధ్ర ప్రదేశ్ లా అప్రెంటిసెస్ అసోషియేషన్ అధ్యక్షుడుగా శ్రీ జె ఈశ్వర ప్రసాద్ ఎన్నికైనారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ పట్టాభిరామ, కార్యదర్శిగా శ్రీ కె. సత్యనారాయణరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ హెచ్. రామచంద్రరావు, కోశాధికారిగా శ్రీ కృష్ణమూర్తిగార్లు ఎన్నికైనారు.

మీ గృహాలకుగాని, ఆఫీసులకుగాని బహు శ్రేష్ఠమైన

ఉక్కు ఫర్నిచరు

ఆల్విన్

కొత్త కొత్త డిజైన్లలో మీకు నచ్చిన

టేబుల్సు, కుర్చీలు మొదలైనవి సరసమైన

ధరలకు దొరుకును

పూర్తి వివరాలకు:

హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్

లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16.

నేడే చూడండి ! నేడే చూడండి !!

భారతనారి ఏమైనా సహించగలదు. భర్త అవమానాన్ని మాత్రం సహించలేదు...అని నిరూపించే ఉత్తమ సాంఘిక చిత్రం.

దుర్గా ఫిలిమ్స్ వారి

పతిభక్తి

నటీనటులు:

సావిత్రి, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, చంద్రబాబు, నాగయ్య

దీపక్ మహల్ హైదరాబాద్ ఆటల సమయాలు: 5-45, 9-30

రాజేశ్వర్ సికిందరాబాద్ ఆటల సమయాలు: 6-15, 9-30

రాజరాజేశ్వరి వరంగల్ (Trupix) రమేష్ నిజామాబాద్ ప్రభాత్ ఖమ్మం రాధాకృష్ణ మహబూబ్‌నగర్

— నవయుగ రిలీజ్ —

సోవియట్ నవకవిత

నేటికాలపు సోవియట్ గేయ పద్యకవిత్వం-ప్రజా హృదయాన్నీ, ప్రజల మనః ప్రవృత్తినీ, ఆశయాలను, ఆకాంక్షలను, సత్యం ఆ ప్రజలు కలగనే సుఖ సుఖమాలను ప్రతిబింబిస్తూ ప్రగమిస్తున్నది. బహు జాతుల సోవియట్ కవిత్వం, వస్తుకేంద్రీకృతమైనదై వివిధ సాహితీ రూపాలలో విశిష్టతను అర్జించుకొన్నది. తరతరాలుగా అనేకమంది కవులు తీరుతీరుల రచనలు చేసి, ఒక్కొక్కరు ఒక్కొక్క బరువడి పెట్టారు. కూటస్తు లనిపించుకొన్న పూర్వకవులు అలెగ్జి సుర్కోవ్. అలెగ్జాండర్ త్వార్డోవ్‌స్కీ, మైఖేల్ ఇసకొవ్‌స్కీ, సెర్గియోర్గీ వియొనిదే, గ్రిగోరీ బ్రోఛా, మిర్జా తుర్స్ జావిలను దేశభక్తి ప్రపూరితమైన జర్మన్ ఫాసిస్టు వ్యతిరేక సంగ్రామానంతరము సాహిత్యంలోకి అడుగుపెట్టిన యువకవులు సెర్గీ ఆర్లోవ్, ముస్తాయ్ కరీం, దేవోర్కిన్, ఎమిన్, కాన్‌స్తాన్‌తిన్ వాసెన్కిన్ అనుగమించారు.

ప్రజా జీవితంతో ముడివడి, ప్రజలతో అవినా భావ సంబంధాన్ని కలిగి వున్నదీ సాహిత్యం. సమకాలీన జీవితాన్ని ప్రతిరూపిస్తూ ఇది. నిర్మాత, యోధ, శకకారుడయిన "సోవియట్ మనిషి" మన హృదయానికి హత్తుకునేటట్టు చేస్తుంది. రానున్న సోవియట్ దేశ తృతీయ రచయితల మహా సభను దృష్టిలో పెట్టుకొని, కవులందరూ గడచినమహాసభ తర్వాత తాము సాధించిన కృషిని ఇప్పుడు అంచనా వేసుకుంటూ, భావి కార్యక్రమానికి ఎదురు చూస్తున్నారు.

సోవియట్ కవుల కృతులలో విస్తృత కథావస్తువులూ, విశిష్టమైన ఊహా కల్పనలతో బాటు బహుజాతుల సోవియట్ సాహిత్యాలకు సంబంధించిన ప్రధాన సమస్యలు, ఆసాహిత్యాలు అభ్యున్నతికి దోహదం చేసిన వినూత్న రీతులు ప్రముఖంగా, ప్రస్ఫుటంగా కనుపిస్తున్నాయి.

స్వెత్లానా కోవలెంకో

"నామాతృభూమి" అన్న నికొలాయేర్య లిన్‌కోవే రచన, వాసిలీ ఝురవల్లోవ్ విరచించిన "బంగారు చాలు," రెండూ, రష్యన్ రైతు జీవితాన్ని చిత్రిస్తూ, హృదయాన్ని కరగించే గేయ కావ్యాలు, వీటిలో సుఖజీవనను కోరుతూ రైతులు, విప్లవ మార్గాన్ని అనుసరించడం అభివర్ణత మవుతున్నది. "బంగారు చాలు" ఒక సైబీరియా కర్షకుని కరుణా విలమైన ఉద్విగ్న ప్రేమగాథ. తోటి గ్రామస్థుని భార్యను ప్రేమించిన ఆ రైతుకు, జారులకాలపు కర్కశ చట్టాలు, దుర్మరణానికి గురికావలసి వచ్చిన శీలవతి అయిన ఒక సుందరి ద్వారా కనువిప్పు కలిగిస్తాయి. వ్యథిత హృదయుడైన ఆ రైతు కావ్యానికి నాయక పాత్ర. జీవిత దర్పణంలో శోకాకులమైన తన ప్రతిబింబాన్నే గాక, సామాజిక సంక్షోభాన్నంతటినీ దర్శించ గలుగు తాడు. సామాన్య ప్రజలు పడుతున్న రకరకాల కష్టాలు, వారి దుర్భర బాధలు, విషతుల్యమైన జీవితం అతనికి ఒక నవోత్తేజాన్ని కల్పిస్తాయి. సాంఘిక అవినీతిని ఎదుర్కొన్నను తిరుగబాటు చేస్తాడు.

రెండవ ప్రపంచయుద్ధ ప్రతిఘోషణ

సోవియట్ కవిత్వంలో ఇంకా రెండవ ప్రపంచ యుద్ధపు భీషణ ప్రతిఘోషణ వినిపిస్తూనే వున్నది. యుద్ధకాలంలో ప్రజలు గురికావలసి వచ్చిన అగ్ని పరీక్షలను, ఈ అగ్ని పరీక్షలకు తాళి, ఆ ప్రజలు సాధించిన మహత్తర విజయాలను ఇంకా స్ఫురణకు తెస్తుంటాయి. అలెగ్జాండర్ త్వార్డో వస్కీ, సెర్గీ ఆర్లోవ్, మైఖేల్ మదిన్, అలెగ్జాండర్ మెజిరోవులు వ్రాసిన కృతులు మరపురాని యీ కృతులు. యుద్ధకాలపు వీరావేశాన్నీ, దేశ సంరక్షణార్థం అపూర్వ త్యాగాలకు వెనుకాడని సోవియట్ ప్రజల వీరోచిత దీక్షను, తమదేశాన్నేగాక ప్రపంచాన్నే ఫాసిస్టు దాస్యం నుంచి తప్పించిన ఆ ప్రజల పరాక్రమాన్నీ ఎలుగెత్తి చాటుతూ ఆరని జ్యోతులవుతున్నాయి. శాంతి సాధనపట్ల సోవియట్ ప్రజలకున్న దీక్షాతత్పరతలు నిర్వక్రమైనవి అఖండమైనవి. గ్రామికులైన అసంఖ్యాక కార్మిక కర్షక ప్రజల, విజ్ఞానవంతులు, కళాప్రియులు భావుకులైన సోవియట్ స్త్రీ పురుషుల శాంతి ప్రియతను నేటి కాలపు సోవియట్ కవిత సమృద్ధంగా చిత్రిస్తున్నది.

నవ నిర్మితిని ప్రోత్సహించే, ప్రస్తుతించే కవితలు

తన దేశం కోసం, తన ప్రజల కోసం పరిశ్రమించడంలోనే సోవియట్ మానవ వర్తన ప్రదీప్త మవుతున్నది. యరోస్లావ్ స్మెల్యకోవే పద్యసంపుటి పారిశ్రామిక నిర్మాణాలలో పనిచేసే కార్మికుల కృషిని ప్రస్తుతిస్తూ, మానవ వర్తనను ఆకృతి దిద్దుటలో శ్రమ జీవన వహిస్తున్న అగ్రగామి పాత్రను అభివర్ణిస్తున్నది. ఆయన సృష్టించిన శ్రామిక పాత్రలు, స్వతంత్రులైన సామాన్యకులు, తమ కృషిని అభిమానించే ఉదాత్త కార్మికులు సాదర దృష్టితో, పరవళం చేసే ఉద్విగ్నతతో స్మెల్యకోవే, తనకు జీవితంలో అత్యంత సన్నిహితులైన ఆ కార్మికులను కావ్య వస్తువుగా అవతరింప జేస్తాడు. "సమ్మెర ప్రేమ" అన్న కావ్యంలో ఫ్యాక్టరీలలో పనిచేసే యువతీ యువకుల ప్రేమను, దాని ఉగ్రతను, ఆ ప్రేమికుల సౌజన్యతనూ; సౌజన్యాన్నీ, శ్రమశీల్యాన్నీ, వారి ఆకాంక్షలను నిరూపిస్తాడు. ఆ తరపు మనుషుల ఆత్మగాన్ని, వాళ్ళు నిత్యం కనే కలలను, ఆశిస్తున్న లక్ష్యాలను, సోవియట్ పరిపాలనా కాలంలో పరిణతి కొచ్చిన ఒక వినూత్న మనః ప్రవృత్తినీ, అక్టోబర్ విప్లవ కాలంలో జన్మించిన అతరపు మనుషులు దేశీయ పంచవర్ష ప్రణాళికల నెరవేర్పును ఎటువంటి ఉద్విగ్నతతో పనిచేసినదీ, ఎట్టి అపూర్వ త్యాగాలు చేసినదీ యీ పద్య కృతులలో ప్రతిబింబిస్తున్నాయి "విశ్రాంతి లేదు" అన్న కృతిలో హాసికి ఝురవల్లోవ్ ఆతరువాతి యువతరాన్ని తీసుకున్నాడు. బీడు భూములను పంటచేలగా సస్యశ్యామలం చేస్తున్న యువతీ యువకుల అనల్ప కృషినికీర్తిస్తాడు యీ కవి. దేశాన్ని ప్రేమించే "ధాత్రీపుత్రులూ" "ట్రాక్టర్ డ్రైవర్లూ" "హైయిలర్ ఆపరేటర్లూ" "హార్వెస్టర్ కంబైన్లను" నడిపే వారూ, నవసృష్టిని చేసేవారూ యీ రచనలలో మెరుపులవలె, చాకులవలె కనుపిస్తుంటారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుయిస్తేచాలు, పంటకోతలకు యీ యువకులు ఎక్కడి కంటె అక్కడికి దూరాలను, భారాలను లెక్కించకుండా దూసుక పోతుంటారు. రచయితతో పాటు యీ పాత్రలూ అవిశ్రాంతంగా నూతన విజయాలను సాధించాలన్న దృఢదీక్షతో నడుము వాల్చకుండా పనిచేస్తుంటారు. బీడుభూములలోని కఠిన జీవితాన్ని అతినిశితంగా వర్ణిస్తాడు తన కల్పనలో వాసిలీ ఝురవరలోవ్ ప్రశ్నతితో పోరాడుతూ యీ నీరులు-సృష్టికి ప్రతిసృష్టి చేస్తూ కొత్త బలాన్నీ సేవనూ చేకూర్చు కుంటారు

కావ్య వస్తువులలోకొత్తదనం

కొత్త కవితలకు ఇతి వృత్తాలవుతున్నది. ప్రపంచ ప్రజల మధ్య శాంతి స్నేహాలతో వర్ధిల్ల గలగాలనే సోవియట్ ప్రజల సహజీవ నాభిలాషం. ఆ ప్రజల యుద్ధ విముఖతం నేటి కవితలలో కెక్కి, శాంతికి సేవాళు లెత్తుతున్నది. "ప్రపంచ వాసులకు" అన్న గీతికలో వాదిమిర్ సొలుఖిన్ శాంతంగా బ్రతుకుతున్న ప్రజలమీద దాడికి దిగడాన్ని, యుద్ధోన్మాదాన్ని కఠినంగా నిరసిస్తాడు. అలెగ్జాండర్ ప్రొకొఫియేవ్ వ్రాసిన "ఇటాలియన్ గీతాలు" అలంకారిక కావ్యభాషలో వ్రాసిన మార్మిక కవితా రీతికి చెందిన దైనా "భారతదేశ సంచారం" అన్న ఇరక్లీ అబషిద్జే కృతిలాగే అంతర్జాతీయ స్నేహ సంఘటనను వస్తువుగా తీసుకొన్న కొత్త రచన "భారత దేశ సంచారం" అన్న యీ కృతి, సరళ కవితా రీతికి చెందిన హృదయం గమ్యమైన ఆధునిక సృష్టి.

అలెగ్జాండర్ ప్రొకొఫియేవ్ కవిత్వాలు భావ గర్భితంగా వుంటాయి. దేశాభిమానాన్నెగాక ఆ కవితలు ఉత్తర రష్యా నిష్ఠురతను చిత్రిస్తాయి. ప్రొకొఫియేవ్ కావ్య జగత్తులో ప్రకాశమానమయ్యే నదులూ, నిర్మల సరోవరాలు, కొండరావి గుబురులూ, చిన్న చిన్న తెర్రీ పండ్ల గుత్తులూ, చవుకుచెట్లూ, ఆరమణీయ ప్రకృతి దృశ్య నేపథ్యం మీద కనుపించే రష్యన్ పడచులూ, చదువరిని మంత్రముగ్ధం చేస్తాయి. ఇటలిని సందర్శించిన యీ కవిని అక్కడి మనోహర ప్రకృతి, చారిత్రక స్థలాలు అన్నిటికన్న ముఖ్యంగా ఆ దేశ వాసుల నిరాడంబరత. అయస్కాంతంలా ఆకర్షించాయి. తన మనోహర అనుభవాన్ని "ఇటాలియన్ గీతాలలో," మాటలలో పాదిగి, అందని అవ్యక్త మాధుర్యానికి అక్షర రూపమిస్తాడు ప్రొకొఫియేవ్

విదేశాలలో వెలుగొందుతున్న సోవియట్ కళిక 'కత్యూషా'

అలెగ్జాండర్ ప్రొకొఫియేవ్ రోమ్ నగర వీధులలో పాడుకోబడుతున్న ఒక సుపరిచిత సోవియట్ గీతాన్ని విన్నప్పుడు తనకు కలిగిన అపూర్వానుభూతిని, పారవశ్యాన్ని ఒక గీతంలో వ్యక్తం చేస్తాడు. సామ్యురాలైన ఒక ఆడంబరం లేని ఒక రష్యన్ రైతు బాలిక పాడినపాట అది. విధ్యుక్తాన్ని నెరవేర్చడానికి ఆ యువతిపడే ఆవేదన అందులో ప్రతిబింబిత మవుతుంది. విదేశాలలోని మా సోవియట్ మిత్రులకు ఆ పాట అప్పుడే ఒక సోవియట్ స్నేహచిహ్నమైంది. బాధతోనో, కోపంతోనో, పాసిస్టులకు వ్యతిరేకంగా పోరాడిన ఇటాలియన్ వీరులు పాడుకొన్న ఈ పాట "కత్యూషా" ఆనోటా ఈనోటా ప్రాకి, రష్యాపొలిమేరల విడిచి పదేశాలశాంతికళికలా వెలుగొందుతున్నదనివ్రాసారు. దానినిగురించి తనగీతంలో ప్రొకోఫియేవ్. యుద్ధ కాలంలోనే కాదు, యుద్ధానంతరంకూడా తీరిక సమయాల్లో ఆ గీతాన్ని ఇప్పటికీ అనేకులు విదేశీయులు హాయిగా పాడుకుంటున్నారు.

నేటి కాలపు సోవియట్ కవితలు శీఘ్ర భావస్ఫోరకాలు ఇటీవల వస్తున్న ప్రేమకవితలతో బాటు సుఖ సంతోషాలకు, స్నేహ సౌజన్యాలకు దారితీసే వెలుగుకళి.

ఆహార పరిస్థితిపై అంసెంబ్లీ చర్చ జరిపే సూచన

హైదరాబాద్, నవంబర్ 29

రోజు రోజుకీ పెరిగిపోతున్న ఆహార ధరలపైన, తక్కువితంగా ఏర్పడిన పరిస్థితిపైన రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. తిమ్మారెడ్డిగారు డిసెంబరు 6వ తేదీసాడు అసెంబ్లీలో ఒక ప్రకటన చేస్తారు. మంత్రిగారి ప్రకటన తర్వాత అవసరమైతే అసెంబ్లీ ఆహార పరిస్థితిపై చర్చ జరుపుతుంది.

డి. బి. ఆర్ మిల్లు మూసివేత కారణంగా ఏర్పడిన పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిసెంబర్ 4వ తేదీన చర్చ జరుపుతుంది.

ఈ తేదీని నిర్ణయిస్తు స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు గారు కమ్యూనిస్టు సభ్యులు బద్దం యెల్లారెడ్డి, యెల్లమందారెడ్డి గారలు ప్రవేశపెట్టిన తీర్మానం దృష్ట్యా ఈ విషయంపై ఒక ప్రకటన చేయాలని కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యను కోరారు.

నవంబర్ 19వ తేదీన గజ్వేల్ తాలూకా తూపురాన్ గ్రామంలో జరిగిన బహిరంగ సభ ఆర్గనైజర్లను కొందరిని అరెస్టు చేసిన సంఘటనపై హోం మంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి డిసెంబర్ 5వ తేదీన అసెంబ్లీలో ప్రకటన చేస్తారు.

బేబీరమణి, హైమవతి భరత నాట్య ప్రదర్శనం

విశాఖపట్నం, నవంబర్ 24

శ్రీ నటరాజ హంస నాట్య కళాశాల విద్యార్థినులు, నాట్యాచార్య శ్రీ పి.వి. నరసింహారావుగారి శిష్యురాండ్రు డా॥ వ్యాఘ్రేశ్వరుడుగారి కుమార్తెలు అయిన బేబీరమణి, బేబీహైమవతి సోదరీమణుల భరత నాట్య ప్రదర్శనం విశాఖపురమందిరంలో ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు శ్రీ నీలంసంజీవ రెడ్డిగారి సమక్షంలో జరిగినది.

బేబీరమణి, హైమవతి సోదరీమణులు శాస్త్ర పద్ధతులలో విభిన్న శాస్త్రరీతులను ప్రదర్శించి ఆబాలగోపాలాన్ని ఆనందపులకిత హృదయులను చేశారు.

ముఖ్య మంత్రి చిరంజీవుల కళాకౌశలాన్ని అభినందించి ఆశీర్వదించారు. నాట్యాచార్యుల శిక్షణా చాతుర్యాన్ని మెచ్చుకున్నారు.

ప్రదర్శనాన్ని పురస్కరించుకొని నాట్య కళాశాలాధిపతులు, నాట్యాచార్యులు శ్రీ నరసింహారావుగారిని అభినందించుచు, చిరంజీవుల నాట్య ప్రదర్శన వివరాలను తెలిపే ప్రత్యేక సంచిక ప్రకటింప బడింది.

సభానాయకులు శ్రీ సంజీవరెడ్డి గారు భరత నాట్యాచార్యులు శ్రీ పి. వి. నరసింహారావుగారికి శిష్యురాండ్రు గురు కట్నముగా నిచ్చిన నూతన జరీ వస్త్రములు, ద్రవ్యమూ యిచ్చి సత్కరించారు. బేబీరమణి, హైమవతుల నాట్య విన్యాసాలను తిలకించి ముగ్ధులైన కొందరు ప్రేక్షక ముఖ్యులు యిచ్చిన బహుమతులను చిరంజీవులకు అందించి ఆశీర్వదించారు.

శ్రీ పి. వి. నరసింహారావుగారు సహజంగా లభించిన కళాభిలాషను స్వయం కృషితో అభివృద్ధి చేసుకొని ఆంధ్ర,ఆంధ్రేతర ప్రాంతాలలో పెక్కు ప్రదర్శనలిచ్చి మెప్పులు పొందిన యువక నాట్యాచార్యులు పరుపురికి నాట్యము నేర్పి ఉత్తమనర్తకీ నర్తకులను, నాట్యోపాధ్యాయులను వెలయించిన ప్రతిభా మంతులు. నేటి ప్రదర్శనం వారి కృషికి వన్నెను కూర్చింది.

నాట్య ప్రదర్శనానికి ముఖ్య మంత్రి, సతీసమేతంగా ఆర్థిక మంత్రి, పరపాలకాధ్యక్షులు శ్రీ పి.వి. రావుగారు, ఆచార్య శ్రీ విన్నా అప్పారావుగారు, మేజర్ కె. ఎన్. రావుగారు, విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఐ. జి. నాయుడు, ఆంధ్రా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి. ఎన్. మూర్తి, డాక్టర్ తిరుమల రావుగారు మున్నగు ప్రముఖులు వచ్చినాట్యాన్ని తిలకించి మిక్కిలి ఆనందించారు.

జోర్డాన్‌లో సైనిక శాసనం రద్దు

అమ్మాన్, నవంబర్ 29

డిసెంబర్ 1వ తేదీ నుంచి జోర్డాన్‌లో సైనిక శాసనం రద్దు కాగలదని పాలస్టీన్ రాజు నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

మంత్రి వర్గం అత్యవసర సమావేశం జరిగిన తరువాత పాలస్టీన్ రాజు రేడియో ద్వారా పై ప్రకటన చేశారు.

గ్రంథసమీక్ష

శ్రీ మద్భగవద్గీత అనువాదకులు శ్రీ "హంసజ" పుటలు 111. గ్రంథప్రాప్తిస్థానం "హంసజ, 8 ఎస్. ఆర్. టి. బ్లాక్, అమీర్ పేట్, హైదరాబాద్ 16 మూల్యం రూ 2.00

వేదాంత సారసర్వస్వమైన శ్రీమద్భగవద్గీతలను సులభము, సరళముగన వ్యావహారికభాషలో తెలుగు వారికి అందిచడానికి శ్రీ "హంసజ" చేసిన ప్రయత్నం శ్లాఘ పాత్రమైనది.

"యదార్థజ్ఞానంలేని కొందరు భోగాలు, ఐశ్వర్యాలు లభించేందుకుగాను ఎంతోకుసుమపేశలంగా ఉపన్యసిస్తారు. వేదాల్లో చెప్పబడిన కర్మలే సర్వశ్రేష్ఠమని వీరి అభిప్రాయం. అది వినా వేరే మార్గంలేదని వాదిస్తారు. కోరికలను సాధించు కొనుటయే వారి పరమార్థం, స్వర్గం పొందడమే వారి పరమావధి. వారు తెలియ జెప్పేత్రోవ అనేక క్రియాకలాపాలతో జటిలంగా ఉంటుంది. ఆకర్మలవలన భోగాలను ఐశ్వర్యాలను అనుభవించేందుకు తగిన ఉత్తమ జన్మలు కలుగుతాయని వారి భావం. ఈ విధంగా ఐశ్వర్యాలలో మతిచిక్కుకొన్న వారి బుద్ధి ఒకే నిశ్చయాన్ని చేపట్టలేదు. సమాధిలో స్థిరపడి ఉండదు. ఇంద్రియాలు, అంతఃకరణ సమాధానపడి ప్రసన్నంగా, స్వచ్ఛంగా ఉండేస్థితి సమాధి ఈ విధంగా శైలిచిక్కగా నడిచినది.

ఐనప్పటికీ అక్కడక్కడ అనువాదం మక్కీకి మక్కీగా ఉన్నదనే చెప్పవలసి ఉన్నది. ఇందువల్ల అనువాదం మూలమును, మూలంఇతర వాఖ్యానాలనూ, అనువాదాలను అపేక్షించడం తటస్థిస్తున్నది. "యోగమందు నిలకడలేని వానికి స్థిరబుద్ధి ఉండదు. భావన ఉండదు భావన లేనివానికి శాంతిలేదు" (2-66) ఈ భావన అనే పదానికిఅర్థంవారు కొంచెం వివరించి చెప్పగూడదా? బుద్ధి ఎప్పుడు నశిస్తుందో అప్పుడికమనుష్యుడే పూర్తిగా నశిస్తాడు. (2-63) మనుష్యుడు అధః పతితుడవుతాడు. "బుద్ధినాశాత్ ప్రణశ్యతి" అనే వాక్యానికి మనుష్యుడు అధఃపతనం పొందుతాడు అని భావంకదా! "అక్షరమునుండి అనగా నశింపులేది దానినుండి బ్రహ్మము ఉద్భవించినది. బ్రహ్మమునుండి కర్మ" ఇత్యాది. (3-14,15) మూలంలో "బ్రహ్మాక్షర సముద్భవం అని ఉన్నమాట వాస్తవమే. పుట్టుకలేని బ్రహ్మమునకు, స్వయంభువైన బ్రహ్మమునకు ఉద్భవం చెప్పడం వేదాంత సంప్రదాయ నిరుద్ధం కదా! కేవలము ఆ మాటలనే ఉపయోగించకుండా ఆ పదాల వాస్తవిక అర్థమును ఆవిష్కరించడం సమంజసంకదా! "బ్రహ్మవేదః। స ఉద్భవః ప్రకాశో యస్యసత్, కర్మ బ్రహ్మోద్భవం, విద్ధిజానీహి బ్రహ్మ పునర్వేదాఖ్యం, అక్షరసముద్భవం అక్షరః పరమాత్మా సముద్భవోయస్యతత్ అక్షర సముద్భావం" అని శంకరులు వ్యాఖ్యానించి ఉన్నారు. బ్రహ్మ అనే పదానికి వేదం అనే అర్థం చెప్పి ఉన్నారు. ఈ వ్యాఖ్యాన్ని అనువాదకులు ఉన్నదిఉన్నట్లుగా వ్రాయడంవిపరీతార్థం యేర్పడు తున్నది. అక్షర సముద్భావం అనే మాటతో తృప్తి జెందక నాశరహితమైన దానినుండి అని సొంతమాటలతో వ్యాఖ్యానించి యున్నారు. నాశరహితమయిన బ్రహ్మం నాశరహితమయిన దానినుండి ఉద్భవించడమేమిటి? "జనకుడు మొదలైనవారు కర్మ ద్వారానే పూర్తి సిద్ధిని పొందారు లోక సంగ్రహం కోసమైనా అనగా ప్రజలను పరస్పరం పట్టి ఉంచడం కోసమైనా కర్మ నాచరించటం యుక్తం" పరస్పరం ప్రజలను పట్టి ఉంచడమనగా నేమి? "ఈ విధంగా వీటిని ఎవడు తాత్వికంగా తెలుసుకుంటాడో అని వ్రాసినారు. యుధార్థంగా అని చెప్పగూడదా? తాత్వికంగా అనే పధం మీద అనేకసార్లు ప్రయోగించి ఉన్నారు.

"గుణకర్మల విధానాన్ని బట్టి నాలుగు వర్ణాలను సృజించాను. కర్తను కాకపోయినప్పటికీ, అవ్యయుడ నైనప్పటికీ ఇందుకు కర్తను నేనే అని తెలుసుకో" (4-13) అని వ్రాసినారు "తస్యకర్తారమపి మాం, విద్ధి అకర్తారమవ్యయం" అనే శ్లోకపాదానికి ఇది అనువాదం. దీనికి శంకరులు చేసిన వ్యాఖ్యానం గమనించదగి ఉన్నది "యస్యమమ యాసంవ్యవహారేణ తస్య కర్మణః కర్తారమపి సంతం మాం పరమార్థతః విద్ధ్యకర్తారమ వ్యయం" మాయా సంవ్యవహారం వల్ల నేను కర్తనైనప్పటికీ నిజంగా నేను అకర్తనని తెలుసుకో అని అర్థం. ఈ విధంగా చెప్పడం యుక్తంగా ఉంటుంది కదా! "యస్య సర్వే సమారంభాః కామ సంకల్ప వర్జితాః॥ అనే వాక్యానికి కోరికవలన కలిగే సంకల్పాన్ని వదలి వేసి, అని అర్థం వ్రాసినారు. వ్యాసుడే మరొకచోటసంకల్పప్రభవాన్ కామాన్ అని ప్రయోగించారు. ఆ పట్టున అనువాదకులు సంకల్పంవల్ల కలిగే కోరిక అనియే వ్రాసి ఉన్నారు. ఇక్కడ కూడా అలాగే చెప్పవచ్చును. "శ్రద్ధావాన్‌లభతే జ్ఞానం తత్పరస్సం యతేంద్రియః" అనే వాక్యానికి శ్రద్ధా వంతుడు ఇంద్రియములను నియమించుకొన్నవాడు. తత్పరుడు అనగా ఆత్మపరుడు అని అర్థం వ్రాసినారు. జ్ఞానాన్ని ప్రస్తుతించే ప్రకరణంలో తత్పరుడు అనే శబ్దానికి జ్ఞానతత్పరుడు అనే అర్థం చెప్పకుండా ఉండటం ఉచితం కాదు. ఇంద్రియ నిగ్రహం కలవాడు అనే అర్థం చెప్పడం యుక్తంగా ఉంటుంది కదా! "బాహ్య విషయాల స్పర్శలలో ఆసక్తి లేనివాడు ఆత్మలో ఉన్న సుఖాన్ని తెలుసుకుంటాడు. అటు మీదట బ్రహ్మంతో ఐక్యాన్ని కలిగించే యోగంలో ఉండి అతడు అక్రమమైన సుఖాన్ని అనుభవిస్తాడు. (5-21) బాహ్యవిషయములగుశబ్దాదులయందు ప్రీతివర్జితుడై బ్రహ్మను సంధానం చేసుకొనే జ్ఞానిస్వాత్మ స్వరూపమందనుభవించు సుఖము అక్షయము, అఖండముతై యుండును. కళ్యాణిపుట (159) ఆత్మలోఉన్న సుఖాన్ని తెలుసుకొని అటు తరువాత బ్రహ్మముతో ఐక్యం కలిగించే యోగంలో ఉండి, అని చెప్పడం యుక్తం కాదు. మూలంలో గూడా అలా లేదు. వీరంతా కూడా పండితులే. అయితే జ్ఞానికే వలం నేనే నా సర్వస్వము అని వ్యాఖ్యానించారు. నా సర్వస్వము అనే వ్యాఖ్యానించారు. నా సర్వస్వము అనగా భగవదనుగ్రహం కాదు అనేటి పొగుపుటుంది. నా సర్వస్వము అనే వాక్యం పాఠకులను తప్పుత్రోవలో పెట్టవచ్చు. భూతములను పాటి స్థితిగతులను కలిగించేది "విసర్గ" దానికే కర్మఅని సంజ్ఞ విసర్గకు అర్థం చెప్పగూడదా? విసర్గఅనగా విసర్జనం పరోమాదులలో విసర్జించే పవిరాదికం. అదే కర్మ సంజ్ఞకం. ఈ విధంగా అర్థం విడమరిచి చెబితే పాఠకులకు ఉపయోగంగా ఉంటుంది. భగవద్గీత అనేక క్లిష్ట పదాలతోనూ, వివాదగ్రస్తములైన వాక్యాలతోనూ కూడిఉన్నది. వాటి భావాన్ని విడమరచి చెప్పినట్లయితే గ్రంథ ప్రయోజనము ఇనుమడిస్తుంది.

సక్రమదిగా కనిపిస్తున్న ఇట్టి అనువాదాలవల్ల గ్రంథ ప్రాశస్త్యానికీ, పాఠయోగ్యతకు ఎట్టి న్యూనత కలుగదు. గ్రంథం సుభోదకం గానూ, పాఠయోగ్యంగానూ ఉన్నది గ్రంథ కర్త కృషి ప్రశంసాపాత్రమైనది.

అమెరికాలో 'థాంక్స్ గివింగ్ డే'

మన దీపావళి వంటిదే

భారత దేశంలో దీపావళి ఎటువంటిదో అమెరికాలో "థ్యాంక్స్ గివింగ్ డే" (ధన్యవాద సమర్పణ పండుగ) కూడా అటువంటిదే. అమెరికాలో ఈ పండుగ చాల విరివిగా జరుపుకొంటారు. దీపావళికి వలెనే ఈపండుగకూడ స్వేచ్ఛకోసం మానవుని పోరాటమే అంతర్భావం.

రచన:

నాగేశ్వర ప్రసాద్

అమెరికాలో 300 సంవత్సరాలకు పూర్వం నుంచి ఈ థ్యాంక్సు గివింగ్ డే పండుగ జరుగుతున్నది. తమ అంతరాత్మకు తోచిన విధంగా, స్వేచ్ఛగా దైవారాధన చేసుకొనే స్వేచ్ఛ కోసం స్లిమ్ రాష్ట్రంలోని ఒకకాలనీకి తొలుదొల్త వచ్చిన ఆంగ్లేయ వలస దారులు మొదట ఈ పండుగ జరుపు కొన్నారు. వీరు 1620 శీతాకాలంలో ఈ కొత్త దేశానికి వచ్చి స్లిమ్‌లో ఈ కాలనీ ఏర్పాటు చేసుకున్నారు. స్లిమ్, మేసచుసెట్సు రాష్ట్రంలో ఉన్నది.

వీరు వచ్చిన తొలి సంవత్సరం ఎన్నో కష్టాలు ఎదుర్కోవలసి వచ్చింది. వ

సైప్రస్ ద్వీపానికి సమితి పరిశీలకులు

రాజకీయ సంఘం సమావేశంలో కొలంబియా తీర్మానం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, నవంబర్ 28

సైప్రస్‌లో పరిస్థితిని ఉన్నదున్నట్టుగా పరిశీలించటానికి, ఎవరికీ అభ్యంతరం లేని పక్షంలో మధ్యవర్తిత్వం వహించి సమస్యను పరిష్కరించటానికి ఐక్యరాజ్యసమితిపరిశీలకులనుసైప్రస్‌కు పంపాలని నేడు రాజకీయ సంఘంలో తీర్మానం ప్రతిపాదించ బడినది.

భద్రతామండలి సభ్యత్వం గల లాటిన్, అమెరికా దేశం, కొలంబియా నేడు ఈ ప్రతిపాదన చేసినది. ఒకరోజు సెలవు పూర్తయిన తరువాత నేడు రాజకీయ సంఘం తిరిగి చర్చను ప్రారంభించినది.

ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా న్యాయమైన పరిష్కార మార్గాన్ని సాధించటానికిగాను పరిశీలక బృందం సహాయంతో బ్రిటన్‌టర్కీ, గ్రీక్ దేశాలు తిరిగి సంప్రదింపులు ప్రారంభించాలని కూడా తీర్మానంలో సూచించ బడినది.

కొలంబియా ప్రతినిధివర్గం నాయకుడు డాక్టర్ అరాజో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం, 1-30 గంటలకు సమావేశం మరుసటి రోజుకు వాయిదా పడినది.

లెబనాన్ పరిశీలక బృందం నియామకం సఫలమైనదని కొలంబియా ప్రతినిధి అన్నారు. అయితే ఈ ప్రతిపాదనకు కొందరు సభ్యులు, ప్రైవేటు చర్చలలో, అంగీకరించలేదనికూడా ఆయన వెల్లడించారు. బ్రిటిష్ ప్రతినిధివర్గం తీర్మానంపట్ల సుముఖత ప్రదర్శించడం లేదు.

నేటి ఉదయం సమావేశంలో సమస్యకు సంబంధించిన పక్షాలు సంప్రతింపులకు ప్రారంభించాలన్న సూచనను సమర్థించినవి.

ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు నాటోకూటమి ప్రయత్నాలు విఫలమైనందుకు అమెరికా ప్రతినిధి విచారం వ్యక్తం చేశారు. మంయా ప్రతినిధి కూడా ఇదే ధోరణిలో ప్రసంగించాడు.

ఇరాన్ ప్రతినిధి బ్రిటన్‌ను సమర్థించాడు.

యుగోస్లావియా ప్రతినిధి గ్రీకు ప్రభుత్వ విజ్ఞప్తిని సమర్థిస్తూ ప్రసంగించాడు.

కృష్ణా జిల్లా వైద్య మహామండలి వార్షికోత్సవం

డిసెంబర్ 1వ తేదీన కేంద్ర మంత్రిచే ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబర్ 29

వచ్చే డిసెంబర్ 1 వ తేదీన కృష్ణాజిల్లా ఆయుర్వేద మహామండలి వార్షికోత్సవం జరుగుతుంది. కేంద్ర సమాచార మంత్రి శ్రీ బి.వి. కేస్కర్ సభకు ప్రారంభోత్సవం చేస్తారు. ఇదే సందర్భంగా జరుగనున్న వైజ్ఞానిక సభకు రాష్ట్ర హోం మంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ సత్యనారాయణ
(డిప్టికలెక్టర్) భువనగిరి

హామీయిస్తున్నారు. డాక్టర్ లుఖ్మాన్‌గారు నాభార్య కంటి పరీక్షచేసి, ఒక కంటి అద్దములకోడు ఇచ్చిరి. కండ్లకు హాయినిచ్చుచున్నది. వీరి కంటిపరీక్ష అనుభవముగల అధునాతనమైనది. కంటి పరీక్ష నిమిత్తమై వీరు ఆధునాతన పరికరములు ఎల్లయు సమకూర్చుకున్నారు. వీరు భువనగిరి క్యాంపులో సుమారు రెండు వందలకన్న అధికప్రజల నేత్ర రోగములు పరీక్షించిరి. పరీక్షింపబడిన ఈ ప్రజలందరికి ఆరోగ్యమై సంతృప్తిగలిగినట్లు నాకు తెల్పి చాలా సంతోషమైనది. నేనును నా అనుభవము వల్ల వీరు గొప్ప ప్రవీణులని తెలిసికొన్నాను.

సం. ( ) తేది 7-1-1950.

మీరును మీకండ్ల పరీక్ష చేయించి మీ కనువగు కంటి అద్దములను చేయించుకొనుటకు రాష్ట్ర ప్రఖ్యాత నేత్రపరీక్షా నిపుణులు డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవను పొందుడు.

మేనేజర్ షోరూం కాళానా
డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్
కంటివైద్య నిపుణులు
హెడ్డాఫీసు: .
"జనతా ఆప్టిషియన్స్"
నిజాంషాహీరోడ్,
ఫోన్ నెం: 5141.

రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలు

బహిరంగపరచే బిల్లును ప్రవేశ పెట్టటానికి ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, నవంబర్ 28

రాజకీయ పక్షాలకు కంపెనీలు ఇచ్చే విరాళాలుబహిరంగ పరుపబడాలని నిర్దేశిస్తూ ప్రభుత్వం కంపెనీ చట్టానికి ఒక బిల్లును తయారు చేయ సంకల్పించినది.

రాజకీయ పక్షాలకు కంపెనీలిచ్చే విరాళాలు 5 వేల రూపాయలకు మించి ఉండరాదనే ఒక అనధికార బిల్లుమీద జరిగిన చర్చకు సమాధానమిస్తూ కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర పై విషయాన్ని నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

ఒరిస్సా గణతంత్ర పరిషత్ సభ్యుడు శ్రీ ఎస్. మహంతి ప్రతిపాదించిన పై బిల్లును లోక్‌సభ నిరాకరించింది. ఆ బిల్లుకు అనుకూలంగా 25 ఓట్లు, ప్రతికూలంగా 93 ఓట్లు వచ్చినాయి.

రాజకీయ పక్షాలకు కంపెనీలిచ్చే విరాళాలపై బొంబాయి, కలకత్తా హైకోర్టులు చేసిన తీర్పులను, పై బిల్లును సమర్థిస్తూ మాట్లాడిన సభ్యులు, సందర్భ శుద్ధిలేకుండా ఉదహరించడం జరిగిందనికూడా శ్రీ సతీష్ చంద్ర అన్నారు. రాజకీయ పక్షాలకు విరాళాలు ఇవ్వబడటాన్ని పై హైకోర్టులు ఆమోదించినాయని, కాకపోతే ఆ విరాళాలు బహిరంగ పరుప బడాలని ఆదేశించినాయని శ్రీ సతీష్ చంద్ర వివరించారు.

కంపెనీలు ఇచ్చే విరాళాల విషయమై పరిశీలన జరుపటానికి రిటైర్డు జడ్జి శ్రీ విశ్వనాథశాస్త్రిగారి అధ్యక్షతన ప్రభుత్వంచే నెలకొల్పబడిన సంఘం కూడా ఆదే నిర్ణయానికి వచ్చిందని, కంపెనీలు అటువంటి విరాళాలియ్యటం జరిగినప్పుడు ఆ మొత్తాలు తమ లాభనష్టాల ఖాతాలో చూపబడాలని సూచించిందని కూడా శ్రీ సతీష్ చంద్ర అన్నారు.

సర్వవ్యాప్తమైన "కంపెనీ లా" సవరణ బిల్లు చర్చకు వచ్చినప్పుడు దానికి తగిన సవరణలు చేయబడవచ్చునని కూడా ఆయన సభ్యులకు హామీనిచ్చారు. ప్రస్తుతం శ్రీ విశ్వనాథశాస్త్రి కమిటీ సిఫారసులు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయనికూడా తెలియ పరిచారు.

అనంతరం శ్రీ మహంతి తన సమాధానంలో ఇలా అన్నారు:

"ఇంతకు పూర్వం ఒకసారి, రాజకీయ పక్షాలకు కంపెనీలు విరాళాలు ఇచ్చే పద్ధతిని నిషేధించాలంటూ ఒక బిల్లు ప్రవేశ పెట్టబడినప్పుడు, అది చాలా లను నిర్మూలించట మౌతుందని ప్రభుత్వం తీవ్రంగా వాదించింది. ఇప్పుడు ఆ విరాళాలకు ఒక సక్రమమైన గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించాలని కోరుకున్నప్పుడు కూడా దాన్ని ప్రతిఘటిస్తున్నది. ఇదంతా తెలివితేటలతో కూడుకున్న అక్రమ చర్య అవునో కాదో సభ్యులే నిర్ణయించాలి." చివరకు పై బిల్లును సభ నిరాకరించింది.

సంస్కృత పాఠశాల వార్షికోత్సవం

శ్రీమతి వై. సీతాకుమారి గారి అధ్యక్షతన

హైదరాబాద్, నవంబర్ 27

హైదరాబాద్, చిక్కడపల్లిలోని శ్రీ గంటి లక్ష్మీనరశింహశాస్త్రి సంస్కృత పాఠశాల ప్రథమ వార్షికోత్సవం ఈనెల 23,24,25 తేదీలలో జరిగింది.

23,24 తేదీలలో జరిగిన సమావేశాలకు అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి ఎల్లా ప్రగడ సీతాకుమారిగారు అధ్యక్షత వహించారు. 23 వ తేదీన పాఠశాల కార్యదర్శి శ్రీ జి. ఎల్. నారాయణగారు పాఠశాల నివేదికను చదివారు.

శ్రీ ఉపాధ్యాయుల గోపాల కృష్ణ వైనులుగారి వేదపఠనంతో సభలు ప్రారంభమైనాయి.

అనంతరం శ్రీమతి సీతాకుమారిగారు మాట్లాడుతూ సంస్కృత భాషా ప్రాశస్త్యాన్ని గురించి విపులీకరించారు.

మొదటి రోజున పాఠశాల విద్యార్థులు "నాహంద బ్రాహం" అనే సంస్కృత రూపకాన్ని, "శాస్త్రజ్ఞుడు" అనే అనే తెలుగు నాటకాన్ని ప్రదర్శించారు. కొందరు విద్యార్థులు భారత నాట్య ప్రదర్శనం జరిపారు.

సంస్కృత రూపకంలో చక్కగా నటించినందుకు, సంస్కృత భాషలో అనర్గళంగా ప్రసంగించి నందుకు కుమారి కె. రాజ్యలక్ష్మి అనే చిరంజీవికి అధ్యక్షులు శ్రీ పప్పు సోమసుందరంగారు ఒక పతకాన్ని బహూకరింపదలచినట్టు ప్రకటించారు.

తెలుగు నాటకంలో అత్యుత్తమంగా నటించిన చిరంజీవి వి. సూర్యనారాయణ మూర్తికి శ్రీ ఎస్. కామేశ్వర గావుగారు ఒకపతకాన్ని ఇవ్వదలచినట్టు వెల్లడించారు.

మూడవ రోజు కార్యక్రమం సంస్కృత శ్లోక పఠనంతోను, వక్తృత్వ పోటీల నిర్వహణంతోను ముగిసింది.

పై ఉత్సవాన్ని శ్రీమతి విద్యారాణి నిర్వహించారు.

సంస్కృత విద్యా కేంద్ర మండలి సందేశాన్ని పంపారు.

ప్రసూతి కేంద్రానికి భవన దానం

పెర్కకొండ్రం గ్రామస్థుని ఔదార్యం

నల్గొండ, నవంబర్ 27

నల్గొండ తాలూకాలోని పెర్కకొండ్రం గ్రామస్థులు సామాజికాభివృద్ధి కార్యక్రమంలో ఉత్సాహ పూర్వకంగా పాల్గొంటున్నారు. బ్లాక్ కార్యక్రమాన్ని జయప్రదంగా అమలు పరచడానికి వారు సంపూర్ణంగా తోడ్పడుతున్నారు.

నల్గొండ కలెక్టర్ శ్రీ శ్రావణ కుమార్ ఇటీవల పెర్కకొండ్రం గ్రామం విచ్చేసినప్పుడు శ్రీ కర్మాటి చినరాములుగారు 5 వేల రూపాయలు విలువచేసే తమ ఇంటిని సామాజికాభివృద్ధి కార్యక్రమానికి గాను దానం చేశారు. ఆ భవనంలో ప్రసూతి కేంద్రం స్థాపించ బడనున్నది.

ఈ సందర్భాన గ్రామంలో జరిగిన సభలో గ్రామస్థులందరూ పాల్గొన్నారు. శ్రీ కర్మాటి చినరాములుగారు దాన పత్రాన్ని కలెక్టరుకు సమర్పిస్తూ 5 వేల రూపాయలు ఖర్చుతో చేసే తమ ఇల్లు ఇకమీదట ప్రభుత్వ సొత్తని అన్నారు.

తమ భవనాన్ని ప్రసూతి కేంద్రం కోసం సమర్పించిన శ్రీ చినరాములు గారిని కలెక్టరు అభినందించారు. ఇందుకోసం ఇదివరకే 3 వేల రూపాయలు విరాళం యిచ్చిన గ్రామస్థులను గూడా కలెక్టరు అభినందించారు. బ్లాక్ కార్యక్రమాలను జయప్రదంగా అమలు పరచడానికి గ్రామ ప్రజలు సంపూర్ణంగా తోడ్పడాలని ఉద్బోధించారు.

నంద్యాలలో దోమల బాధ

మంత్రులకు కర్నూలు వెనుకబడిన జాతుల సంఘం విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 25

కర్నూలు జిల్లా వెనుకబడిన జాతుల సంఘ రాయబారవర్గ మొకటి నేడు కర్నూలు అతిథి భవనంలో మకాం చేస్తున్నదనీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖా మాత్యులైన శ్రీ కె. వి. నరసింగరావు గారిని, స్థానిక స్వపరిపాలనా మాత్యులైన శ్రీ డి. సంజీవయ్యగారిని కలుసుకొని నంద్యాలటౌన్‌లో దోమలబాధ విపరీతంగా ఉండడం వల్ల పిల్లలు మరణించుచున్నారని, దోమల నివారణకు ప్రతియింటిలోనూ డి.డి.టి. ఎక్కువగా చల్లునట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ రాయబార వర్గం మంత్రులకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తూకర్నూలు, కడప కాల్వక్రింది భూములకు రెండవ కారు పంటకు నీరు సప్లయి చేయాలనీ, నంద్యాల, సంజీవనగర్ తూర్పు పడమర దిశల రోడ్డును టౌన్ నుంచి కోర్టులమీదుగా నూనె పల్లెకు పోవు రోడ్డుతో కలపిన యెడల దగ్గర దారి యేర్పడు తుందనీ, కనుక ఈ రోడ్డు నిర్మించాలనీ కోరారు. మురికికి పుట్టినిల్లయి, ఎప్పుడూ కలరా వ్యాధికి గురి అవుతున్న నంద్యాల పట్టణానికి మురికినీటి కాల్వలు యేర్పాటు చేయాలని విజ్ఞాపన పత్రం కోరింది. నంద్యాలలో నీటి కోళాయి పనులు మూడు సంవత్సరాల నుంచీ జరుగుతున్నప్పటికీ ఇంకా కోళాయిలు యేర్పడలేదనీ, త్వరగా పనులు పూర్తి అయ్యేటట్లు, చూడవలసిందని మంత్రులను విజ్ఞాపన పత్రం కోరింది.

"కుందు"నది పనులను పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు వారు వెంటనే ప్రారంభించాలనీ, మున్సిపాలిటీవారు నిల్వ చేయుచున్న కంపోస్టు నంద్యాలకు వచ్చే ముఖ్యమైన రోడ్డుకు సమీపంలో ఉన్నందున దానినుండి వచ్చే దుర్వాసన దుర్భరంగా ఉన్నది కాబట్టి కంపోస్టును అక్కడి నుంచి తొలగించి దూరంగా ఉంచే యేర్పాట్లు చేయించాలని విజ్ఞాపన పత్రం కోరింది.

రాయబార వర్గంవారుచెప్పినదానిని మంత్రులు సావధానంగా విని తగుసహాయం చేయగలమని హామీ యిచ్చారు.

కార్యవర్గ సమావేశం

కర్నూలు జిల్లా వెనుకబడిన జాతుల సంఘ కార్యవర్గ సమావేశం జనాబ్ జి. అబ్దుల్లాసాహెబ్‌గారి అధ్యక్షతన జరిగింది. సభకు శాసన సభ్యులైన శ్రీయుతులు ఎన్. వెంకటయ్యగారు, జనాబ్ మహబూబ్ అలీబేగ్, ఎన్. కె. లింగంగారలు విచ్చేశారు. ఉపసంఘం తయారు చేసిన నియమావళిని సభవారు పరిశీలించారు. సంఘ నియమావళి నను సరించి జిల్లా, తాలూకా, గ్రామ సంఘాలను యేర్పాటు చేసే కార్యక్రమాన్ని శీఘ్రంగా కొనసాగించాలని తీర్మానించారు.

జహీరాబాద్, నవంబరు 27

ఈ వారం మొదట్లో ఉన్న వాతావరణం కారణంగాను, పడిన వర్షపు జల్లు మూలంగాను ఈ తాలూకాలోని ఉలవలు మొదలయిన పంటలకు చాలా నష్టం కలిగినట్టు తెలుస్తున్నది.

రాబి పంట కూడా దెబ్బ తింటుందేమోనని రైతులుభయపడుతున్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవం

విరాళాల వసూళ్లకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 28

ఈ ఏడు డిసెంబరు 5న జరిగే సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భాన దేశవ్యాప్తంగా డబ్బు పోగు చెయ్యడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు విపులమైన ఏర్పాట్లుచేశాయి. దుస్థితిలో ఉన్న మాజీ సైనికులకు, వారి కుటుంబీకులకు ఆర్థిక సహాయం చెయ్యడానికీ, వివిధ దళాల సిబ్బందికి సౌకర్యాలు సమకూర్చడానికి, యీ మొత్తాన్ని వినియోగిస్తారు.

డిసెంబరు 5న త్రివిధ దళాల చిహ్నాలను ముద్రించిన టెండాలను ప్రజలకు పంచిపెట్టి, వారు స్వచ్ఛందంగా ఇచ్చే విరాళాలను స్వీకరించడం జరుగుతుంది. ఈ ఏడాది చిన్న పతాకలు 120 లక్షల దాకాను, కార్లకు తగిలించుకునే టెండాలు 1.25 లక్షల దాకాను తయారు చేశారు.

తెలంగాణా జాగీర్ గ్రామాలలో భూమి శిస్తు

రెవెన్యూమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 29

తెలంగాణాలో పూర్వం జాగీర్ గ్రామాలుగా ఉండిన గ్రామాల భూమి శిస్తు ఖల్సా (రైత్వారీ) గ్రామాలలోని భూమిశిస్తుకు సమం చేయబడిందని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు శాసనసభలో శ్రీ కె. రామచంద్రారెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. తెలంగాణాలో జాగీర్లను రద్దుచేసిన తరువాత 970 జాగీర్ గ్రామాలలో, 968 గ్రామాలలో సెటిల్‌మెంట్ పనులు పూర్తి అనవనీ, తక్కిన రెండుగ్రామాలలోకూడా మూడునెలలలో సెటిల్‌మెంటు పనులు పూర్తిఅవుతవనీ మంత్రి తెలిపారు.

బ్లాకులలో సాగునీటి సౌకర్యాలు

రాష్ట్రంలోని వివిధ జాతీయవిస్తరణ సర్వీస్ బ్లాకులలోనూ, సామాజికాభివృద్ధి బ్లాకులలోనూ 1955-56, 1956-57 సంవత్సరాలలో 78 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యాలు కల్పించబడినవనీ ప్లానింగ్, అభివృద్ధిశాఖమంత్రి శ్రీ వి. వి. రాజుగారు శ్రీ విశ్వేశ్వరరావ్ (కమ్యూనిస్టు) గారి ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. వివిధబ్లాకులలో నిర్మించబడిన బావులసంఖ్య 2,772 అని అన్నారు.

గోశాలలకు కేంద్ర ప్రభుత్వ గ్రాంటు

గోశాలలు, గోసదనాలు స్థాపించడానికిగాను 1957-58లో కేంద్ర ప్రభుత్వం దాదాపు 1.15 లక్షల రూపాయలు మంజూరు చేసిందని వ్యవసాయ, పశుపోషణ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు సభవారికి తెలిపారు.

ఆయుర్వేదానికి ఒకే బోర్డు

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు రెంటికీ ఒకే ఆయుర్వేద బోర్డు స్థాపించడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నదని ముఖ్య మంత్రి సభ వారికి తెలిపారు.

ముఖ్యమంత్రి అనుబంధ ప్రశ్నకు సమాధాన మిస్తూ ఆంధ్ర ప్రాంతంలో ఆయుర్వేదానికీ, యునానికీ ఒక బోర్డు హోమియోపతికి మరొక బోర్డు ఉన్నదని తెలిపారు. తెలంగాణాలో దేశీయ వైద్యానికి ఒక బోర్డు ఉన్నదనీ అన్నారు.

దేశీయ వైద్య కళాశాలను స్థాపించే పథకమేమీ రాష్ట్ర ద్వితీయ ప్రణాళికలో కేర్పడ లేదని ముఖ్య మంత్రి శ్రీ పి. నరసింగరావ్ (సోషలిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. ఐనప్పటికీ రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యాభివృద్ధికి యునానీ, వైద్యాభి వృద్ధికీ ఒక లక్ష రూపాయలు కేటాయించ బడిందని అన్నారు.

సంగారెడ్డిలో భారత్ సేవక్ సమాజ కార్యకర్తల సమావేశం

సంగారెడ్డి, నవంబర్ 29

సంగారెడ్డిలో భారత సేవక్ సమాజ కార్యకర్తల సమావేశం గత22వ తేదిన సమాజ కార్యాలయంలో జరిగినది. శ్రీ నారాయణదాస్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కృష్ణామాచారి, రామమనోహరరావు, సారథి, పరశురాం సింగ్ కార్యకర్తల నుద్దేశించి మాట్లాడిరి. శ్రీ నారాయణదాస్‌గారు సమాజ కార్యక్రమాలలో రాబోవు మార్పులను గురించి, పంచవర్ష ప్రణాళికా విజయానికి ప్రజా సహకారం కొరకు కార్యకర్తలు దీక్షతోపని చేయాలని ఉద్బోధించిరి. తదుపరి జిల్లాలో సమాజ శిబిరాలను నిర్వహించటానికి కమిటీ నియమించబడినది.

శ్రీ సోమప్పగారి వందన సమర్పణలతో కార్యక్రమం సమాప్తమైనది.

చిన్నతరహా పరిశ్రమల ప్రాముఖ్యం

ప్రధాన మంత్రి సందేశం

బొంబాయి, నవంబరు 28

"చిన్నతరహా పరిశ్రమలకూ, కుటీర పరిశ్రమలకూ ప్రత్యేక ప్రాధాన్యం యివ్వాలని నా నిశ్చితాభిప్రాయం. ఈ చిన్నరకం గృహ పరిశ్రమలు దేశవ్యాప్తంగా విస్తరించి అనేక మంది నిరుద్యోగులకు భుక్తిని కల్పించడమేగాక దేశ ఉత్పత్తుల పెంపుదలకు కూడ తోడ్పడాలి. ఈ పరిశ్రమలకు విశేషంగా విదేశ ద్రవ్య మారకంతో పని లేదు. వాటికల్లా కార్యదీక్ష, సహాయం వుండాలి. వికేంద్రీకరణ రంగాన్ని అభివృద్ధిచేయడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను సమస్థితిలోకి తీసుకు రావడానికి ఈ పరిశ్రమలు విశేషంగా తోడ్పడగలవు. ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మేజర్ ఇండస్ట్రీస్ ఆఫ్ ఇండియా యాన్యుయల్‌కు పంపిన సందేశంలో పేర్కొన్నారు. ప్రొఫెసరు యం. పి. గాంధి దీనికి సంపాదకత్వం వహించారు.

ప్రధాన మంత్రి తమ సందేశంలో యింకా యిలా అన్నారు: "భారత దేశం ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలలో పరిశ్రమల పెంపుదల సమస్య అతి ముఖ్యమైనది. మన అభివృద్ధికి ప్రాతిపదిక అయిన వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు మనం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము. అది ఎంతోసబబుకూడ. పెద్ద పరిశ్రమలు, ప్రాతిపదిక పరిశ్రమల అభివృద్ధికి మనం చక్కటి పునాదులు వేశాం. ఇవి పని చేస్తూండగానే చిన్నతరహా పరిశ్రమలు పెంపొందక తప్పదు. అయినా చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమల అభివృద్ధి విషయంలో మనం ప్రత్యేక శ్రద్ధ వహించక తప్పదు. వీటిని సహకార పద్ధతులలో అభివృద్ధిచేయాలి. దేశంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమల వాడలను నెలకొల్పడంలో యీ కృషికి అంకురార్పణ జరిగింది. ఈ విషయంలో ఎంతోకృషిజరగాలి. అది జరుగుతుందనీ విశ్వసిస్తున్నాను. అనువైన చోట్ల ఫ్యాక్టరీలను నెలకొల్పి, మంచి నీరు, విద్యుచ్ఛక్తి, మురుగు పారుదల సౌకర్యాలు, తపాలా సౌకర్యాలు, బ్యాంకింగు సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు కల్పించడమే ఈ పరిశ్రమల వాడలను స్థాపించడంలోని అంతర్యం. విశేష సమృద్ధిగల్గిన నగరాలలో గల చిన్నతరహా పరిశ్రమలను ఈ వాడలలోకి మార్చారు. ఇందువల్ల నగరాలలో మురికి పేటలను నిర్మూలించి కార్మికులకు చక్కని వసతి సౌకర్యాలను కల్పించడానికి అవకాశం వుంటుంది. ఈ కేంద్రాలలోని కార్మికులు తమ సాంఘిక, సాంస్కృతిక జీవితాలను పెంపొందించుకోగలుగుతారు. పైటన్నింటిని మించి చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ఈ కేంద్రాలు దోహదం యివ్వగలవు."

ఇందూరులో కాళిదాస జయంతి

ఇందూర్, నవంబర్ 27

నిజామాబాద్ జిల్లా ఇందూరులో భారతీయ విజ్ఞాన సమితి, శ్రీ రఘునాథ సంస్కృత పాఠశాలల సంయుక్త ఆధ్వర్యాన కాళిదాస జయంత్యుత్సవం సప్తాహ మహావైభవంగా జరిగింది. చివరి దినమైన నవంబరు 23 వ తేదీన సాహిత్య విద్యా ప్రవీణ శ్రీ దోర్బల విశ్వనాథ శర్మగారి అధ్యక్షతన సాయంకాలం 5 గంటలకు మహాసభ జరిగింది.

శ్రీ సముద్రాల శ్రీనివాసాచార్యులవారు కాళిదాసు దేశీకాలాలను గూర్చి ప్రసంగిస్తూ కాళిదాసు ఉజ్జయనీ నివాసియని, ప్రథమ శతాబ్దంలో ఉండిన మహాకవి యని నిర్ధారణ చేశారు.

సారస్వతమాస పత్రిక "తేనెపలుకు" సంపాదకులు శ్రీ టి. నరసింహంగారు తమ ఉపన్యాసంలో మేఘ సందేశంలో కాళిదాసు చూపిన ఉత్తమశృంగారమును, నాటి సాంఘిక పరిస్థితులను వివరించారు.

అద్వైత వేదాంతశిరోమణి బ్రహ్మశ్రీ విఠంశాస్త్రిగారు తమ ఉపన్యాసములో రఘువంశకవికి లభించిన కాళీదేవికృపావిశేషమును వక్కాణించిరి.

తర్కన్యాయ వేదాంత చూడామణి శ్రీ కృష్ణాచార్యులు కాళిదాసుని కుమార సంభవ కావ్యపు ప్రశస్తినుగ్గడించుచు సంస్కృత, హిందీ భాషలలో ప్రసంగించిరి.

శ్రీ ఫణిభట్ల వెంకటప్పయ్యగారు కాళిదాసునిరచనలలో "భారతీయ సంస్కృతి" అన్న విషయముపై మధుర గంభీరమైన శైలిలో ప్రసంగించుచు దిలీపుని గోసేవ, రఘుమహారాజు అతిథి సత్కారము మొదలగు భారతీయ సంస్కృతికి జీవగట్టులైన విషయములనెన్నిటినో వివరించారు.

శ్రీదోర్బల విశ్వనాథశర్మగారు తమ అధ్యక్షోపన్యాసంలో కాళిదాసుని యభిజ్ఞాన శాకుంతలి నాటకము నందలి కథాచమత్కృతులు వివరించారు.

ఆనంద పరవశులైన సభాసదుల కరతాళ ధ్వనులతో విద్వాన్ శ్రీ కృష్ణమాచార్యులవారి కృతజ్ఞతాభివందనములతో ఉత్సవములు ముగిసినవి.

వార్తావళి

మంగళవారం, డిసెంబర్ 2, 1958

హైదరాబాద్

ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-00 హైదరాబాద్ బి వలె 7-45 సంగీత శిక్షణ 8-00 హైదరాబాద్ బి వలె 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె 1-00 బాపూరావ్ జోషీ: హిందూస్థానీ గాత్ర సంగీతము 1-30 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 సితార్: నిలయ విద్వాంసుడు 3-00 హైదరాబాద్ బి వలె 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బివలె 6-15 కన్నడమున కార్యక్రమము 7-00 హైదరాబాద్ బి వలె 7-15 మరాటీలోకార్యక్రమము 7-30 శాయిర్‌కి జవాబ్‌సే 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 హైదరాబాద్ బి వలె 9-15 ఉర్దూలో వార్తలు 9-30 పాదికా సుస్థా నాటిక: (ఉర్దూ) 10-00 బాపూరావ్ జోషీ: హిందూస్థానీ గాత్ర సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగున వార్తలు 7-15 ప్రపంచం సీతారామ్: వేణువు 7-45 హైదరాబాదు ఎ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 టి.జి.ఎస్. వీరరాఘవాచారి 1-00 హైదరాబాద్ ఎ వలె 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు 1-50 తెలుగున వార్తలు 2-00 వాద్య సంగీతము 2-20 టి.జి.ఎస్. వీరరాఘవాచారి 2-50 హైదరాబాద్ ఎ వలె 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామ సంగీతము 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము చంద్రలోకం: బాబూరాజు గేయం, వ్యవసాయగోష్ఠి: ఫిల్మ్ గీతము. ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము భాస్కర రామాయణ సుందరకాండమునుండి పురాణ కాలక్షేపం 7-30 లలిత సంగీత్ 7-45 నాదస్వరం 8-00 శ్రోతల కోరిన పాటలు 8-30 మైసూరు సదాశివరావు కృతులు: 9-00 ఆంగ్లమున వార్తలు 9-10 సాహిత్య నందిని 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తి రంజని 7-00 తెలుగున వార్తలు 7-15 ప్రపంచం సీతారామ్: వేణువు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 లలిత సంగీతం 1-30 వేణువు డి. అమేల్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 8-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు బి. ఎస్. ఎమ్. దత్ 8-30 ఎన్. అణ్ణామలై నాయకర్ 8-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-0 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఎ మల్లికార్జునయ్య 7-30 రాగ రసము: జేహాగ్ 8-00 ప్రపంచం సీతారామ్: వేణువు 8-30 లలిత సంగీతం, రావా మరచినావా, సలామోయి, ఎమ్. ఎస్. రామారావు: 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 సాహిత్యనందిని 9-30 ఎ.ఐ.ఆర్ వాద్యబృందము 10-00 ఎన్. అణ్ణామలై నాయకర్ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

లెబనాన్‌లోని సమితి పరిశీలకులు

డిసెంబర్ 8 నాటికి ఉపసంహరణ పూర్తికాగలదట

బీరుట్, నవంబర్ 29

డిసెంబర్ 8 వ తేదీలోగా లెబనాన్‌లోని ఐక్యరాజ్య సమితి పరిశీ

నేటి విద్యా విధానం లోపభూయిష్టం

సంస్కరణ అవసరమని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 29

వర్తమాన జీవితావసరాలకు కొరగాని లోప భూయిష్టమైన విద్యా విధానమే నేడు విద్యార్థులలో అశాంతి ప్రబలటానికి కారణమని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు ఇక్కడ అన్నారు.

దేశంలో నేటి విద్యా విధానానికి లక్ష్యాలు, ఆదర్శాలు లేవని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ విమర్శించారు నేటి విద్యా విధానం విద్యార్థి ఆశయాలకు అనుగుణంగా లేదని, తత్ఫలితంగా అశాంతి, అలజడి ప్రారంభమై క్రమశిక్షణ నశించినదని ఆయన అన్నారు

గుర్గాన్‌లోని ద్రోణాచార్య ఎన్. డి. కళాశాలలో రాష్ట్రపతి స్నాతకోత్సవ న్యాసమిచ్చారు.

ఈ రోజుల్లో పరీక్షలకు అధిక ప్రాముఖ్యమివ్వబడుతున్నదనీ, అందువల్ల పరీక్షలో ఉత్తీర్ణత పొందటమే లక్ష్యంగా విద్యార్థి విద్యాభ్యాసం సాగిస్తున్నాడనీ, అయితే కళాశాల వదలి వాస్తవ జీవిత రంగంలో ప్రవేశించిన తరువాత నిస్సహాయ స్థితినుభవిస్తున్నాడనీ రాష్ట్రపతి అన్నారు. విద్యార్థికి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని ప్రసాదించే విద్యావిధానం రూపొందించబడాలని ఆయన ఉద్బోధించాడు.

విద్యార్థికి, ఉపాధ్యాయుడికి మధ్య వ్యక్తిగత సంబంధం లేకపోవటం ఒక లోపమనీ, విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య, సిన్నిహితత్వం పెంపొందుతేనే తప్ప నేటి విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులు కాలేరని ఆయన అన్నారు.

నవీన శాస్త్రాలు బోధించటం, నవీనబోధనా పద్ధతులను అనుసరించటం మంచిదని రాష్ట్రపతి సూచించారు.

ఏ నూతన పద్ధతి ననుసరించి నప్పటికీ, మన ప్రాచ్య ఆదర్శాలకు అనుగుణ్యంగా వ్యవహరించాలనీ, మన సాంప్రదాయాలను విస్మరించి నూతన పద్ధతిని అనుసరించటం దేశానికి ఉపకరించదనీ ఆయన అన్నారు.

గతానికీ, వర్తమానానికి అనుగుణంగా ఉత్తమ విద్యావిధానం సాధించబడాలని ఆయన అన్నారు.

మహిళా కళాశాలకు నేడు సెలవు

మహిళా కళాశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు డిసెంబర్ ఒకటవ తేదీనాడు సెలవు ఉంటుందని ప్రిన్సిపాల్ శ్రీమతి ఇ. సాంబి నేడు ప్రకటించారు. ఆఫీసుమాత్రం యథాప్రకారం పనిచేస్తుంది.

పొట్లాల కోసం మునిసిపల్ ఫైళ్ళు

కార్పొరేషన్ సమావేశంలో వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 29

హైదరాబాద్ మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖకు చెందిన కొన్ని ఫైళ్ళు స్థానిక దుకాణాలలో పొట్లాలు కట్టడానికి ఉపయోగపడుతున్నట్లు నేడు నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో వెల్లడైనది.

శ్రీ సత్యనారాయణ శాస్త్రి ఈ ప్రసక్తిని తెచ్చారు. ఈ విషయమై విచారణ జరిపించగలనని కమిషనర్ హామీ ఇచ్చారు.

రైల్వేలకు బొగ్గు సరఫరా

న్యూఢిల్లీ, నవంబర్ 28

రైల్వేలకు సరఫరా అయిన బొగ్గు కొంతవరకూ నాసిరకందని కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నిన్న లోక్‌సభలో శ్రీ రామేశ్వర్ తాంతియా ప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియచేశారు.

నాసిరకం బొగ్గు సరఫరా కావడం వల్ల 1957-58 వ సంవత్సరంలో రైల్వేలకు అయిన ఆదనపు వ్యయం వివరాలు తెలియజేస్తారా? అన్న ప్రశ్నకు ఉపమంత్రి సమాధానం చెబుతూ, యీ బొగ్గును బట్వాడా తీసుకునే కేంద్రాలలో నూటికి ఒక వంతు వేగనులను మాత్రం పరీక్షించి నందున కచ్చితమైన లెక్కలు చెప్పడం సాధ్యం కాదని అన్నారు. 1957-58 లో రైల్వేలు జరిపిన రెండు ప్రత్యేక నాణ్య పరిశీలన సర్వేల ఫలితంగా, నాసిరకం బొగ్గు సరఫరా కారణంగా నూటికి 11 వంతులు అదనంగా ఖర్చయినదని తేలిందని, వీటిని ఆధారంగా ఆ సంవత్సరంలోని నష్టాన్ని తేల్చడం సాధ్యం కాదనీ ఉపమంత్రి అన్నారు.

ప్రధాని నెహ్రూ హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

ప్రారంభించారు. మహాత్మాగాంధీ బోధనలను పెడచెవిపెట్టి ఆయన పేరుతో విగ్రహాలను, భవనాలను నిర్మించటం నిరర్థకమని శ్రీ నెహ్రూ అన్నారు.

గాంధీజీ పేరును స్మరించటం తనను తేజవంతుడిని చేసినదనీ, అయితే ఆయన బోధనలు విస్మరించ బడుతున్నందుకు విచారంకూడా కలుగుతున్నదని ఆయనఅన్నారు. మనం ఆయనబోధనలను విస్మరించాం. మనం ఎంతవరకు ఆయన అడుగుజాడలలో నడిచాం? కాలంమారుతుంది. కాలం మార్పులో కొత్తసమస్యలు ఉద్భవిస్తాయి. కొత్తసమస్యలకు కొత్త పరిష్కార మార్గాలు ఉంటాయి. కళ్ళు మూసుకొని సమస్యను పరిష్కరించటానికి ప్రయత్నిస్తే ప్రయోజనంలేదు కొత్తభావాలతో మారుతున్న ప్రపంచమిది. కొన్నిసార్లుపొరపాటుచేస్తాం. మరికొన్నిసార్లు సక్రమంగా వ్యవహరిస్తుంటాము. మనదేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన మూల సూత్రం, అహింసాసూత్రాన్ని మనం విస్మరించాం. ఇదే నాకు బాధకలిగిస్తున్నది. గాంధీజీ జీవించి ఉన్నపుడు ఆయననుంచి నేర్చుకొని ఆయనతో కలిసి పనిచేసే అవకాశం ఉండేది. అప్పుడు కూడా ఆయనను అర్థం చేసుకోలేమనీ, ఆయన అడుగుజాడలలో నడవలేమేమోననీ అనుకుండే వాడిని. అర్థమయినదే చేయమని బాపూజీ అంటుండేవారు. ఆయన మన ఆలోచనకు అందని మహామేధావి ఆయనతో వాదించి కూడా ఆయన సలహాలనేవిన్నాం. ప్రజలు యావన్మందీ ఆయన సలహాలను పాటించారు. బ్రిటిష్ వారిని ప్రతిఘటించడమే గాంధీజీ సంకల్పం కాదు. ప్రజలను శక్తివంతంగా సమయిక్యంగా చేయాలని ఆయన సంకల్పించారు.

గాంధీజీఉద్దేశంలో దేశాన్ని పటిష్టం చేయటమే నిజమయిన స్వరాజ్యం. "కొన్ని విభేదాలవల్ల మనం శక్తిహీనులమయితే పరాయి వాళ్లు మనపై పెత్తనం చెలాయిస్తారు" అని బాపూజీ అంటుండేవారు. ప్రజలు మేల్కొన్నరోజున బ్రిటిష్ పాలన అంతమొందగలదని గాంధీజీ ఉద్బోధించారు. తానే దైనా తప్పులు చేసిన పక్షంలో వాటిని వెంటనే అంగీకరించి ఇతరులు తప్పులు చేయకుండా గాంధీజీ సరిదిద్దే వారని శ్రీ నెహ్రూ అన్నారు.

పంజాబు మంత్రి రాజీనామా

ఛండీగఢ్, నవంబర్ 30

పంజాబ్ వైద్య, ఆరోగ్య మంత్రి మాస్టర్ గుర్ బంటా సింగ్ ఎన్నికల్ల నేరదని నవంబర్ 7 వ తేదీనాడు ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చినందున ఆయన ఈ రోజున మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. అయితే ఆయన రాజీనామాను ముఖ్య మంత్రి అంగీకరించారో లేదో తెలియలేదు.

ఖండాంతర రాకెట్

అమెరికా ప్రయోగం

కేప్ కానవెరాల్ (ఫ్లారిడా) నవంబర్ 29

అమెరికా నేడు తొలిసారి, ఖండాంతర రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించినది. ఇది 6325 మైళ్ళదూరం ప్రయాణించినది. ప్రయోగం నిన్నరాత్రి జరిగినది. దీని బరువు నూరు టన్నులు రాకెట్ విజయవంతంగా అభ్యాన్ని చేసుకొన్నదన్న వార్త విని అధికారులు హర్షం ప్రకటించారు.

ప్రయోగ ఫలితాలన్ని నూటికి నూరు పాళ్లు విజయవంతమైనవనీ, రాకెట్ సరిగా లక్ష్యాన్ని చేరుకొన్నదనీ వైమానిక శాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

అరబ్ రిపబ్లిక్‌పై ట్యునీషియా ఆరోపణ

విచారణ జరగాలని కైరో ప్రభుత్వ ప్రకటన

కైరో, నవంబరు 29

తనను హత్య చేయటానికి అరబ్ రిపబ్లిక్ కుట్ర చేసినదని ట్యునీసియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బోర్గిబా చేసిన ఆరోపణపై విచారణ జరపటానికిగాను తటస్థ విచారణ సంఘం నియమించబడాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ కోరినట్టు నేడిక్కడ ప్రకటించబడినది.

గత అక్టోబరు నెలలో అరబ్ రిపబ్లిక్ ట్యునీషియా దౌత్య సంబంధాలను త్రెంపి వేసుకొన్నది.

కేడెట్లకు వైమానిక శిక్షణ

గవర్నర్ శ్రీ సచార్‌చే ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నేడు ఎన్. సి. సి. విమాన దళంలో "గ్లయిడింగ్ శిక్షణకు" ప్రారంభోత్సవం జరిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ఎన్. సి. సి. దళమ వార్షికోత్సవ సందర్భాన జరిగిన పెరేడులో కేడెట్ల అభివందనాలను గవర్నర్ స్వీకరించారు. జంట నగరాలలోని వివిధ పాఠశాలల బాలబాలికా కేడెట్లు 1200 మంది గవర్నర్ నిలుచున్న వేదిక ప్రక్కగా అభివాదనలు చేస్తూ నడిచి వెళ్లినారు. ఉత్సవాన్ని చూడవచ్చిన వందలాది ప్రజలు క్రమం తప్పకుండా అడుగులు వేస్తూ నడుస్తూన్న కేడెట్ల చురుకుతనమును ప్రశంసించారు.

గ్లయిడింగ్ శిక్షణ నేడు ప్రారంభం కావడంతో ఎన్. సి. సి. మూడు అంగాలు, అనగా పదాతి, నౌకాదళ, వైమానిక శాఖలు పరిపూర్ణత్వము పొందుతున్నవి. ఇదివరలో ఎన్.సి.సి.కి పదాతి, నౌకాదళ శాఖలు మాత్రమే ఉండినవి.

ప్రధాని శ్రీ నెహ్రూ మొదలయిన ప్రముఖులనేకులు ఎన్. సి. సి. వైమానిక దళానికి శుభాకాంక్షలు పంపారు.

కేడెట్లు తమప్రక్కగా నడిచి వెళ్లిన తరువాత గవర్నర్ ప్రసంగిస్తూ "దేశాన్ని రక్షించే బాధ్యత భవిష్యత్ పౌరులైన మీపై ఉన్నది. త్యాగ నిరతిని, ధర్మ నిరతిని, సుశీలాన్ని మీరు పెంపొందించుకోవాలి." అని ఉద్బోధించారు.

గవర్నర్ ఇంకా ఇలా అన్నారు: "ఆకాశంలోవిహరించే ఆసక్తిని యువకులకు కలిగించడానికి గ్లయిడింగ్ ఎంతైనా తోడ్పడుతుంది. పట్టుదలగా కష్టపడి పనిచేసినట్లయితే మీరు ఉత్తమోత్తములైన విమానచోదకులై, విమాన చోదనమును అభివృద్ధిపరచే దేశాలలోనే స్థాయికి తీసుకొనివచ్చే అవకాశం ఉన్నది. ఉత్తమోత్తములైన వైమానికులయ్యే మహదవకాశం ఈ శిక్షణవల్ల మీకు కలుగుతున్నది. ఈ అవకాశాన్ని మీరు బాగా ఉపయోగించుకోవాలి" అని ఉద్బోధించారు.

వింగ్ కమాండర్ మాథ్యూస్ గవర్నర్‌కు స్వాగతమిస్తూ ఇలా అన్నారు. "దేశంలోని బాలికా దళాల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానం అలంకరిస్తున్నది. సీనియర్, జూనియర్ కేడెట్ డివిజన్లలో బాలురసంఖ్య దాదాపు 11 వేలు, బాలికల సంఖ్య 3,500."

15 వ ఆంధ్ర వైమానిక దళం నేడు అధికార రీత్యా ప్రారంభించబడింది. గత సంవత్సరం మార్చి 15 న ఈ దళం ఏర్పడింది. అప్పటి నుంచీ దళం అభివృద్ధి అవుతూ వస్తున్నది. ఇటీవల పూనాలో జరిగిన వార్షిక వైమానిక శిబిరంలో క్రీడల ట్రాఫీని ఆంధ్రప్రదేశ్ దళం తో పంచుకున్నది.

ఎన్. సి. సి. వైమానిక దళంలోని సీనియర్ డివిజన్ కేడెట్లు స్వల్ప ఖర్చుతో వైమానికయాన ప్రథమ పాఠాలను నేర్చుకోవానికి ఈ గ్లయిడింగ్ శిక్షణ అవకాశం ఇస్తుంది.

వింగ్ కమాండర్ మాథ్యూస్ సీనియర్ ఆఫీసర్లను గవర్నర్‌కు పరిచయం చేశారు. కెప్టెన్ అహమదుద్దీన్ పెరేడుకు నాయకత్వం వహించారు. భారతవిమానదళం బ్యాండు, ఆర్డ్‌నెన్స్ కోరు బ్యాండు గీతాలను ఆలపించారు.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road, Hyderabad.
Editor: K. S. Subrahmanyam.

ప్రజల ఇక్కట్లు నివారణకు కృషి

మండల కాంగ్రెస్ కమిటీలకు శ్రీ పిడతల రంగారెడ్డి ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 29

పదయాత్రలలో ప్రజలు తెలుపుకొన్న కష్టనిష్ఠురాలను తొలగించడానికి మార్గాలు ఆలోచించడానికిగాను ప్రతి జిల్లాలోను డిసెంబర్ 20,30 తేదీల మధ్య మండల కాంగ్రెస్ కమిటీల సమ్మేళనములను జరపాలని ఏ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆదేశించారు.

ఈ సమ్మేళనాలు జిల్లా ముఖ్యపట్టణంలో జరిగితే బాగుంటుందని శ్రీ రంగారెడ్డి సూచించారు.

శ్రీ రంగారెడ్డిగారు నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను బలపరచడానికి తన కార్యక్రమాన్ని వెల్లడించారు. "గాంధీ జయంతి వారంలో జరిగిన పదయాత్రలు చాలా జయప్రదమైనవి. కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు అపరిమితమైనఉత్సాహంకలిగించడానికి ఈ యాత్రలు ఎంతైనా తోడ్పడినవి, చాలా మంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ఆశయాలను గూర్చి, కార్యక్రమాన్ని గూర్చి ప్రచారం చేయడం మాత్రమే గాక స్థానిక ప్రజల కష్టనిష్ఠురాలను గూడా తెలుసుకొన్నారు' చాలా కాలం నుంచీ అపరిష్కృతంగా ఉన్న స్థానిక సమస్యల విషయమై వారు నిజ్ఞప్తులు అందుకొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలలో ప్రజలకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నది. కాంగ్రెస్ వర్కర్లు తమకష్టాలను తొలిగేట్లు చేస్తారనే గట్టి నమ్మకం ప్రజలకుఉన్నది. కనుక పదయాత్రలలో తెలియ వచ్చిన ప్రజల కష్టనిష్ఠురాలను తొలగించడం జిల్లా కాంగ్రెస్ కమిటీల ప్రథమ కర్తవ్యం అని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రజల కోర్కెలు గ్రామాలలో మంచినీటి సౌకర్యాలు, మైనర్ ఇరిగేషన్ వనరుల మరమ్మతు, హరిజనులకు భూమి, నివేశనాలు, ఇళ్ళు కట్టుకొనడానికి సామగ్రి, రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు మొదలైన వాటి సంబంధించి ఉన్నవి. ప్రభుత్వం వారు వీటిని శ్రద్ధగా విచారించి శీఘ్రంగా పరిష్కరించవలసి ఉన్నది. ఇందుకోసమే నేను ప్రతిజిల్లాలోను మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులందరి సమ్మేళనాలు జరగాలని జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆదేశించాను. అని శ్రీ రంగారెడ్డి గారు వివరించారు.

ఈ సమ్మేళనాలకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి ఒకరు, ఒక మంత్రి హాజరవుతారు. ఈ సమ్మేళనాలు పదయాత్రలో ప్రజలు తెలుపుకొన్న కష్టనిష్ఠురాలను పరిశీలిస్తవి. జిల్లా స్థాయిలో పరిష్కరించడానికి వీలైన అంశాలపై నిర్ణయాలు చేస్తవి. ఈ సమ్మేళనం పూర్తిఐన తరువాత మంత్రి జిల్లా అధికారుల సభను సమావేశపరిచిమండల కాంగ్రెస్ కమిటీలసమ్మేళనాలలో చేసిన నిర్ణయాలను అమలు పరచడానికిచర్యలు తీసుకుంటారు. జిల్లా కాంగ్రెస్ అను సంధాన కమిటీ సభ్యులు గూడా ఈ సభలో పాల్గొంటారు. ఈ విధంగా అనేక సమస్యలు పరిష్కారమవుతవని శ్రీ రంగారెడ్డిగారు ఆశించారు. జిల్లా అంతటికీ సంబంధించిన సమస్యలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి, మంత్రికి వివరాలతో సహా పంపితే త్వరగా నిర్ణయాలు చేయడానికి వీలవుతుంది.

మంత్రులకు తాత్కాలికంగా జిల్లాలు కేటాయించటం గూడా జరిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత వెల్లడించారు. ఈ కేటాయింపు ఈక్రిందివిధంగా ఉన్నది: నెల్లూరు, అనంతపూరు జిల్లాలు (ముఖ్య మంత్రి) హైదరాబాద్, నల్గొండ (హోంశాఖ మంత్రి) కృష్ణా, గుంటూరు (రెవెన్యూ మంత్రి) విశాఖ, శ్రీకాకుళం (ఆర్థిక శాఖ మంత్రి) మెదక్, కరీంనగర్ (ప్లానింగ్ అభివృద్ధి శాఖ మంత్రి) నిజామాబాద్, ఆదిలాబాద్ (ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి) ఖమ్మం, వరంగల్ (స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి) జంట నగరాలు (సహకార శాఖ మంత్రి) మహబూబ్ నగర్, కర్నూలు (విద్యాశాఖమంత్రి) చిత్తూరు, కడప (వ్యవసాయశాఖ మంత్రి) పశ్చిమ గోదావరి (రాకపోకల శాఖ మంత్రి) తూర్పు గోదావరి (లఘు పరిశ్రమల మంత్రి)

ఈ మంత్రులు డిసెంబరు 20 తేదీ తరువాత తమకు ఒప్పజెప్పబడిన జిల్లాలలో రెండు రోజులు ఉంటారు.

ప్రతి మంత్రితోనూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి ఒకరు ఉంటారు.

జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం

అన్ని జిల్లాల కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం డిసెంబరు 14వ తేదీన, గాంధీభవనంలో ఏ. పి. సి. సి. కార్యాలయంలో జరుగుతుందని గూడా శ్రీ రంగారెడ్డిగారు అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు సంస్థ వ్యవస్థకు సంబంధించిన విషయాలు సభలో చర్చకు వస్తవి. వచ్చే మూడు నెలల కార్యక్రమాన్ని నిర్ణయించడం గూడా జరుగుతుంది.

ఈ సభ నిర్ణయాలకు తుది రూపం ఇవ్వడానికిగాను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ డిసెంబరు 15వ తేదీన జరుగుతుంది.

గవర్నర్ విశాఖ, శ్రీకాకుళం జిల్లాల పర్యటన

డిసెంబరు 5 నుంచి 10 రోజుల కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 29

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ డిసెంబరు 5వ తేదీన ఇక్కడినుంచి విమానంలో విశాఖపట్నం వెళ్ళి ఆనాడు వాల్తేర్ గ్రీష్మ నివాసంలో బస చేస్తారు. డిసెంబర్ 7వ తేదీన శ్రీకాకుళం వెడుతారు. డిసెంబరు 8వ తేదీన నరసన్నపేట, వేదులవలస, టెక్కలి ప్రాంతాల్లో పర్యటించి ఆనాటిరాత్రి శ్రీకాకుళం చేరుకుంటారు.

డిసెంబరు 9వ తేదీన గారకు బయలుదేరి వెడతారు. నారాయణపురం ఇరిగేషన్ ప్రాజెక్టును, సంతిల్లివద్ద నీటిలో మునిగి ఉండగల వంతెనను తనిఖీ చేసి ఆనాటి సాయంత్రం శ్రీకాకుళం చేరుతారు. డిసెంబరు 10 వ తేదీన గరివిడి మీదుగా బొబ్బిలి వెళ్లి అక్కడ అతిథిగృహంలో బసచేస్తారు. తరువాత చిలకలపల్లి చూచుకొని బొబ్బిలి అతిథి గృహానికి తిరిగి వస్తారు.

డిసెంబరు 11 వ తేదీన గవర్నరు విశాఖపట్నం వెడుతారు. పగలు 11 గంటలకు అతిథి గృహం చేరి అనాడు అక్కడ ముకాం చేస్తారు. మరునాడు పరవదకు బయలుదేరివెళ్ళి సాయంత్రం వాల్తేరు చేరుకుంటారు. డిసెంబరు 13వ తేదీన అనకాపల్లికి బయలుదేరి వెడతారు. నవంబర్ 14న బాలచెరువు వెడతారు.

డిసెంబరు 15వ తేదీన విమానంలో విశాఖపట్నంనుంచి నగరానికి తిరిగి వస్తారు.

తిరుగుబాటు కాంగ్రెసువాదుల సమావేశం

సంజీవరెడ్డి మంత్రివర్గంపై విమర్శలు

తిరుగుబాటు కాంగ్రెస్ వారులు అధికారం నాడు ప్రతాపగిర్జీకోశిలో ఒక సమావేశం జరిపి "అధికారంలో ఉన్న గ్రూపు" తీసుకుంటున్న వివిధ చర్యలను తీవ్రంగా విమర్శిస్తూ ఒక తీర్మానం చేశారు.

సంజీవరెడ్డి మంత్రివర్గానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సృష్టించటానికిగాను జిల్లా, తాలూకా స్థాయిలలో కార్యకర్తలు సమావేశాలు ఏర్పాటు చేయాలని వారు సలహా లిచ్చారు.

సాయంకాలపు సమావేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వారిని తీవ్రంగా విమర్శిస్తూ పలువురు ప్రసంగాలు చేశారు. మాజీ మంత్రి గౌతు లచ్చన్న తిరుగుబాటుదారులు కాంగ్రెస్ లో నుంచి నిష్క్రమించి వేరే పార్టీ ఒకటి స్థాపించుకోవాలని సలహా ఇచ్చారు.

సమావేశకర్త శ్రీ చెన్నారెడ్డి చర్చను సమీక్షిస్తూ త్వరపడి ఎట్టి నిర్ణయానికి రావటం క్షేమకరం కాదని తమ సహచరులకు సలహా లిచ్చారు. కాంగ్రెస్‌లోనుంచి వెడలిపోవటం తగదని, ఆ సంస్థలో ఉంటూనే తమ శక్తిని వృద్ధిపరచుకోవాలన్నారు.—ఎ.ఎన్.ఎస్.

లెబనాన్‌లో అరెస్టులు

బీరుట్, నవంబర్ 29

ఆయుధాలను కలిగిఉన్న నేరానికి నేడు ఉత్తర లెబనాన్‌లో ఎక్కువమంది అరెస్టు చేయబడినట్లు అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇక్కడ ప్రకటించినది.

నిన్న రాత్రి కుంటి రక్షణ నిబంధనలు మరింత కట్టుదిట్టంగా అమలు పరచబడుతున్నవి.

లెబనాన్‌లో క్లిష్ట పరిస్థితి ప్రారంభమైన రాత్రిగా ఇప్పటి వరకు జరిగిన సంఘటనల వివరాలు నేడు పార్లమెంట్‌కు సమర్పించబడినవి.

14 వ సంయుక్త వారం!
ఆర్ ఆర్. పిక్చర్సువారి
కార్తవరాయనికథ
నైట్షో...రామన్న
అలంకార్ రీగల్
సికిందరాబాద్ హైదరాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30
—కర్ణాటక రిలీజ్—
(TRUPIX)

విజయవంతమైన 8 వ సంయుక్త వారం!
సంగీతా వారి
ఇంటి గుట్టు
దిల్‌షాద్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్
మార్కండేయ వరంగల్ హనుమాన్ రాయచూర్
(TRUPIX) — చమ్రియా రిలీజ్ —

విజయవంతమైన 8 వ సంయుక్తవారం!
చంద్ర ఫిలిమ్స్ వారి
సోల్వా సాల్
దేవ్ ఆనంద్, వహీదా రెహమాన్, బిపిన్ గుప్త, కమ్మూ, సుందర్
అశోక్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్
(TRUPIX) — హేమలీలా పిక్చర్స్ రిలీజ్—

జయప్రదమైన 6వ సంయుక్తవారం!
బాసు చిత్రమందిర్ వారి
సవేరా
అశోక్‌కుమార్, మీనాకుమారి, బిపిన్‌గుప్త, లీలామిశ్రా, కమ్మూ, ధూమల్, శాంసన్, కుందన్, షీలావాజ్
రాయల్ హైదరాబాద్ లిబర్టీ హైదరాబాద్
(Trupix) —శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!
జలరుహా వారి
రాజనందిని
కమల్ - హైదరాబాద్
మినర్వా పిక్చర్స్ వారి
సారంగధర
రాహత్‌మహల్ - హైదరాబాద్
(Cima) — నేషనల్ ఆర్ట్స్ పిక్చర్స్ రిలీజ్ —

106 వ సంయుక్త రోజు!
అనుపమ వారి
అత్తా ఒకింటి కోడలే
నటీనటులు: జగ్గయ్య, రమణమూర్తి, రమణారెడ్డి, పెరుమాళ్లు, చదలవాడ, సూర్యకాంతం, గిరిజ, ప్రమీల, లక్ష్మీకాంతం, హేమలత, సీత
సాగర్ హైదరాబాద్ చిత్ర టాకీస్ సికిందరాబాద్
(Cima) - పూర్ణా రిలీజ్ -

12 వ దిగ్విజయ సంయుక్త వారం!
ఇటువంటి ఉత్తమ చిత్రం నూటికీ కోటికీ ఒకటుంటుంది.
అనుపమ్ చిత్ర వారి
* తలాఖ్ *
ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30
(Trupix) — ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్ —